THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 (02058 Regd. No. H 92

సంపుటి: 19 సంచిక: 48 ** హైద్రాబాదు, మంగళవారం 22-2-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా పి.	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

మార్చి 1 నుండి విశాఖపట్నంలో బియ్యం రేషన్ తగ్గింపు

హైదరాబాద్, ఫిబ్ర 21

మార్చి 1వ తేదీనుండి విశాఖపట్నంలో బియ్యము రేషన్ హైదరాబాదులోవలె మార్చబడును. ఇప్పుడు 240 గ్రాముల బియ్యం, 60 గ్రాముల గోధుమ ఇస్తున్న విశాఖపట్నంలో కూడా 200 గ్రాముల బియ్యం, 100 గ్రాముల గోధుమ ఇస్తారు. దేశమంతటా బియ్యంరేషన్ ఎత్తివేయ ఉద్దేశించిన సమావేశ నిర్ణయానుసారం ఈమార్పు జరుగుచున్నట్లు రాష్ట్రవాణిజ్య మంత్రి శ్రీ ఎ.సి.సుబ్బారెడ్డి నేడు వెల్లడించారు.

కొత్తపన్నులు లేకుండ 31 లక్షలమిగులుతో 66-67 రాష్ట్రబడ్జెట్

శాసనసభలో ఆర్థికమంత్రి డా॥ చెన్నారెడ్డి ప్రతిపాదన

ఎన్.జి.ఓ.ల కరువుభత్యం సమస్యపై కొద్ది రోజుల్లో ఏదైనా జరుగవచ్చునని ప్రస్తావన

రాష్ట్రబడ్జెట్ సంగ్రహస్వరూపం

వివరాలు	1965-66 బడ్జెటు అంచనా	1965-66సవరింప బడినబడ్జెటుఅంచనా	1966-67 బడ్జెటుఅంచనా
	(లక్షలలో)		
ప్రారంభనిల్వ	మైనస్ 190.45	613.39	మైనస్ 12602.00
రెవెన్యూపద్దు:	15452.65	15235.17	17423.68
ఆదాయంఖర్చు	16122.72	16586.51	17892.98
మిగులు లేదా తరుగు	మైనస్ 670.07	మైనస్ 1351.34	30.70

హైద్రాబాదు, ఫిబ్రవరి 21

1966-67వ సంవత్సరానికై రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో రు. 31 లక్షల నామమాత్రపు మిగులు బడ్జెటును ప్రతిపాదించారు.

1966-67వ సంవత్సరానికై రెవెన్యూఆదాయం రు.174.24 కోట్లు; ఖర్చు రు.173.98 కోట్లుగా అంచనా వేయడమయినది.

ఈ బడ్జెట్ లో కొత్త పన్నుల ప్రతిపాదనలేవీ లేవు.

ప్రభుత్వ నాన్ గజిటెడ్ ఉద్యోగులకు కరువు భత్యము హెచ్చింపు విషయమై రానున్న కొద్ది రోజుల్లో తాము కొంత ఏమైనా చేయగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులతో తాము ఈ విషయమై సంప్రదింపులుజరుపుతున్నామని ఆర్థికమంత్రి తెలిపారు.

1965-66వ సంవత్సరపు సవరింపబడిన అంచనాలు రు. 351 కోట్ల కొరతతో ముగియనున్నాయి. 1965-66 ఆదాయం రు. 152.35 కోట్లు ఖర్చు రు. 165.86 కోట్లు ఉండగలదు. తొలుత 1965-66కై ఆదాయము రు. 154.58కోట్లు ఖర్చు రు. 161.28 కోట్లని అంచనా వేయబడింది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి 1966 - 67 బడ్జెటు అంచనాలను ప్రతిపాదిస్తూవచ్చే సంవత్సరం పరిస్థితులు బాగుపడగలవని 1965 - 66 లో లాగా దేశాన్ని క్లిష్టమైన ఆర్థిక రాజకీయ పరిస్థితులు ఎదుర్కొనవని అనుకుంటున్నామని తెలిపారు. అయితే ఖర్చును తగ్గించే విధానాలను పటిష్ఠంగా అనుసరిస్తూనే వుంటామని వీటి పూర్తి ఫలితాలు 1966 - 67 లో సిద్ధించవచ్చునని ఆశిస్తున్నామన్నారు. ఆర్థికమంత్రి ఇంకా ఇలా తెలిపారు:-

రెవిన్యూ వసూళ్ళు: బడ్జెట్ ప్రకారం మొత్తం రెవిన్యూ రూ॥ 174.24కోట్లు (సవరించిన అంచనాల ప్రకారము రూ॥ 152.35 కోట్లు). కింది ముఖ్య పద్దుల కింద పెరుగుదల లభించింది:-

	(రూ. కోట్లు)
రాబడిపన్ను	0 12
భూమి రెవిన్యూ	4 78
రాష్ట్ర ఎక్సైజు సుంకాలు	0 71
మోటారు బండ్లపై పన్నులు	0 61
అమ్మకంపన్ను	2 40
మిగతాపన్నులు, సుంకాలు	0 65
వడ్డీ	5 24
వ్యవసాయం	0.34
కేంద్ర ఎక్సైజు సుంకాలు	4 16
కేంద్రంనుంచి సహాయకగ్రాంట్లు	1.74

రెవిన్యూ ఖర్చు: ఖర్చుబడ్జెట్ ప్రకారం మొత్తం రెవిన్యూ రూ॥ 173.98 కోట్లు వుంటుంది. 1965 - 66 సవరించిన అంచనాల ప్రకారం ఈ మొత్తము రూ॥ 165 86 కోట్లు వుంది. వివరాలు:-

	(రూ. కోట్లు) సవరించిన అంచనాలు 1965-66	బడ్జెటు అంచనాలు 1966-67
(1) మామూలు ఖర్చు	129.65	149 22
(2) రాష్ట్రప్రణాళిక పథకాలు	27 99	16.81
(3) కేంద్రం సూచించిన పథకాలు		7.92 8.40
		165.86 178 93

1966-67లో మామూలు ఖర్చులోని పెరుగుదల వివరాలు:-

(1) ఇదివరకేఆమోదించినఖర్చుకై కేటాయింపు - అంటే మూడవ ప్రణాళిక పథకాలను కొనసాగించటానికి, నిర్వహించటానికి అయ్యే నిత్యఖర్చు- రూ॥ 14.5 కోట్లు.

(2) కరువు భత్యంలో పెరుగుదల 1-6-1965 నుండి మంజూరు చేయబడింది. ఈ ఏడాది 8 నెలల్లో దాని ప్రభావం సవరించిన అంచనాల్లో ప్రతిబింబించింది. వచ్చే ఏడాది బడ్జెట్‌లో పూర్తి సంవత్సరానికి కేటాయింపుచేయబడింది. సవరించిన అంచనాలకన్న ఇది అదనముగా రూ॥ 2 5 కోట్లు వుంటుంది. రూ॥ 2 5 కోట్లు.

(రెండవపేజీ చూడుడు)

చైనాకు ఔషధ వాహక జలాంతర్గామి

వున్నదని శ్రీ చ్యవన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

చైనా ఒక ఔషధవాహక జలాంతర్గామిని 1965లో నిర్మించినట్టు తెలుస్తున్నదని నేడు లోకసభలో రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ వెల్లడించారు.

శ్రీ హేమ్‌కారువారు శ్రీచ్యవన్ లిఖితపూర్వకమైన సమాధాన మిస్తూ భారత ప్రభుత్వము జలాంతర్గామి విధ్వంసక నౌకలను తయారు చేయడానికి చర్యలు తీసుకొంటున్నదని, అయితే ప్రజా క్షేమం దృష్ట్యా వివరాలు చెప్పలేనని అన్నారు.

ఇండోనీషియా రక్షణమంత్రి బర్తరఫ్

సుకర్నో చే మంత్రివర్గ పునర్నిర్మాణం

సింగపూర్, ఫిబ్ర 21

ఇండోనీషియాలో ఆర్థికమంత్రి సుకర్నో నేడు మంత్రివర్గాన్ని పునర్నిర్మించాడు. మునుపు రక్షణ మంత్రిగా వున్న జనరల్ ఎ. హెచ్. నసూషన్ కొత్తమంత్రివర్గములో చేర్చబడలేదని జకార్తారేడియో ఈ రాత్రి వెల్లడించింది.

విద్యుచ్ఛక్తి సౌకర్యం

హైదరాబాదు, ఫిబ్ర 21

వరంగల్లు జిల్లా మహబూబాబాదు తాలూకాకల్యాలా గ్రామములో వ్యవసాయ, పారిశ్రామిక, గృహావసరాల నిమిత్తమున్నూ, విధి దీపాల నిమిత్తమున్నూ రూ- 1,88.958ల ఖర్చుతో విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని కలిగించే ప్రతిపాదనకు విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు అంగీకారాన్ని తెలియజేశారు.

గంద్రగోళం మధ్య ప. బెంగాల్ బడ్జెటు ప్రతిపాదన

శాసనసభ సమావేశం ప్రారంభమైన 7 నిమిషాలకే వాయిదా

కలకత్తా, ఫిబ్రవరి 21

పశ్చిమబెంగాల్ శాసనసభ బడ్జెట్ సమావేశము నేడు ప్రారంభమయిన 7 నిమిషాలకే గందరగోళం మధ్య వాయిదాపడింది- రాష్ట్రఆర్థిక మంత్రి 1966-67 బడ్జెటును సభకు సమర్పించి తమ ప్రసంగాన్ని మొదలు పెట్టగానే సభ్యులు కేకలు వేయడము ప్రారంభించారు.

స్పీకర్ శ్రీ కేశబ్ బసూ వైపు తిరిగి సభ్యులు పెద్దగా అరుస్తూ అరెస్టు చేయబడిన ముగ్గురు శాసన సభ్యులను విడుదలచేయాలని డిమాండుచేశారు.

ఆ తరువాత వెంటనే చాలామంది సభ్యులు 24 పరగణాలలో గతవారం జరిగిన సంఘటనలపై వాయిదా తీర్మానాలను ప్రవేశపెట్టడానికి అనుమతి కోరారు- స్పీకర్ వాటిని తోసిపుచ్చుతూ తను నిర్ణయాన్ని ప్రకటించగానే కొందరు సభ్యులు వెంటనే లేచి స్పీకర్ సీటుకైవైపు తోసుకొనివెళ్ళి ఆయనతో తీవ్రముగా వాదించారు.

ఆ కేకలు, వాగ్వివాదాల మధ్య ఆర్థికమంత్రి శ్రీ కిరణ్‌శంకర్ ముఖర్జీ తమ బడ్జెటు ప్రసంగాన్ని చదవడం ప్రారంభించారు- యిద్దరు సభ్యులు ముందుకువచ్చి ఆయన ఎదుట వున్న మైక్‌ను తొలగించారు- అంతలోగా కాంగ్రెసు సభ్యులు అడ్డుపడి మళ్ళీ మైక్‌ను యథాస్థానములో పెట్టారు.

ఆ తరువాత మళ్ళీ ఆయన ప్రసంగం చదవడం మొదలు పెట్టగానే ప్రతిపక్షసభ్యులు ఆయన చేతిలో నుండి కాగితాలను లాక్కున్నారు- వారిని వారించడానికిమరికొంతమంది సభ్యులు ఘర్షణకు దిగారు.

కేకలు, ఒకర్నిఒకరు తోసుకోడం వగయిరా జరుగుతుండగా స్పీకరు ఆర్థికమంత్రి తమ ప్రసంగాన్ని చదివేసి సభకు సమర్పించినట్టుగా తాము ప్రకటిస్తూ సభను వాయిదా వేస్తున్నానని చివరకి ప్రకటించారు-

పశ్చిమబెంగాల్ శాసన మండలిలో కూడా సరిగా ఇలాగే తీవ్రగందరగోళపరిస్థితి ఏర్పడి ఆర్థిక మంత్రి బడ్జెటు ప్రసంగము కొనసాగ నీయని వాతావరణములో 8 నిమిషాలకే శాసనమండలి సమావేశం వాయిదా వేస్తూ మండలిఅధ్యక్షుడు డా॥ పి. సి. గుహరాయ్ ప్రకటించారు-

లోకసభలో అవిశ్వాస తీర్మాన ప్రయత్న వైఫల్యం

పశ్చిమ బెంగాల్‌లో అరెస్టులు

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

పశ్చిమబెంగాల్‌కు శాశ్వతనివాసయ్యం, కిరసనాయిలును సరఫరా చేయడంలో విఫలమైనదనే ఆరోపణపై నేడు లోకసభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం తేవడానికి విఫల ప్రయత్నం జరిగింది.

శ్రీమతి రేణుచక్రవర్తి శ్రీయస్. యస్, బెనర్జి వాయిదా తీర్మానానికై ఇచ్చిన నోటీసుకు అనుమతించాలని ప్రతిపక్ష సభ్యులు వాదించినపుడు ఆ తీర్మానాన్ని అనుమతించేందుకు ఎంత మంది సభ్యులు సుముఖులుగా వున్నారని ప్రశ్నించారు. అప్పుడు 50 మంది సభ్యులు మాత్రమే తీర్మానం ప్రవేశానికి సుముఖులుగా వున్నట్టు లేచి నిలబడ్డారు.

పశ్చిమబెంగాల్‌లో ఆహారం, కిరసనాయిలు కావాలంటూ ఆందోళన జరుగుతున్న వాతావరణంలో దేశరక్షణ నిబంధనల కింద నేడు పోలీసులు 105 మందిని నిర్బంధించారు రాష్ట్రవ్యాప్తంగా నేడు అరెస్టులు జరిగాయి గత వారం ఆహారాందోళన పెచ్చురేగి పోలీసులు పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాల జిల్లాలో మూడుసార్లు కాల్పులు జరిపారు- ఈ ఆందోళన సందర్భంగా ఇప్పటికి 788 నుండి అరెస్టయ్యారు-

లోకసభలో తాష్కెంట్ ఒప్పందం ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

లోకసభ నేడు తాష్కెంటుఒప్పందాన్ని నేడు ఆమోదించినది.

జనసంఘ్, సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు సరసనగా సభనుండి వాకౌట్ చేశారు.

పాకిస్తాన్‌లో అణుశక్తి రియాక్టర్ వున్నట్టు తెలిసిందని శ్రీమతి గాంధీ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

ఆణ్వాయుధాలు తయారు చేసుకోగలిగే స్థాయిలో ఒక అణుశక్తి కేంద్రాని పాకిస్తాన్ నెలకొల్పిన విషయము భారత ప్రభుత్వానికి తెలియదని లోకసభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

అయితే పాకిస్తాన్‌లో కూడా ఒక అణుశక్తి రియాక్టర్ వున్న అంశము భారత ప్రభుత్వానికి ఒకవార్త వల్ల తెలిసిందని మనదేశములో 1957లో మన శాస్త్రవేత్తలు నెలకొల్పిన "అప్సర" తరువాతనే ఆ రియాక్టర్‌ను పాకిస్తాన్ ఒక అమెరికన్ సంస్థ సహాయంతో రూపొందించినట్టు వివరాలు తెలిశాయని ఆమె అన్నారు.

అణుబాంబు ప్రయోగాలపై పాక్షిక నిషేధాన్ని అమలు జరపాలనే ఒప్పందముపై పాకిస్తాన్ కూడా సంతకముచేసిన దేశములకాబట్టి పాక్ తన అణుశక్తిని శాంతి ప్రయోజనాలకే వినియోగించగలదనే శ్రీమతి గాంధి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మార్చి మూడోవారం లోపని మానివేత

ప్రభుత్వంతో సిబ్బంది సంఘాల చర్చలు విఫలించినట్లు ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 21

మార్చి మూడో వారంలోగా కరువుభత్యం హెచ్చింపు డిమాండును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించనిలో పని మానివేయడానికి ఎన్. జి. ఓలు, నాల్గో తరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంఘాల నాయకులు నేడు నిర్ణయం ప్రకటించారు.

బడ్జెటును నేడు శాసనసభలో ప్రవేశ పెడుతూ ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి ఎన్- జి- ఓ-ల డిమాండ్లను గురించి విస్పష్టమైన ప్రకటన చేయనందున బడ్జెట్ ప్రవేశపెట్టబడిన కొద్ది సేపటికే ఎన్- జి- ఓలు, ఉపాధ్యాయులకు చెందిన 7 సంఘాల నాయకులూ మార్చి మూడో వారంలో పని మానివేసే ఉద్యమం ప్రారంభించేట్లు నిర్ణయం వెల్లడించారు- మార్చి మూడో వారంలో ఏ తేదీ నుండి పని మానివేసేది స్పష్టపరుచబడలేదు-

ఎన్. జి. ఓల ప్రతినిధులు, ఆర్థిక మంత్రి జరిపిన చర్చలు, నేటిఉదయం ఎన్. జి. ఓల ప్రతినిధులముఖంకుంతిరి కలిసినప్పుడు జరిగిన చర్చలు దురదృష్టవశాత్తు ఫలించనేనేదలి ఉద్యోగుల సంఘాల నాయకులు తెలియజేశారు.

కరువుభత్యంకింద 3,5 కోట్లకు మించి ఎక్కువ వ్యయానికి ప్రభుత్వం సమ్మతం ఒప్పుకోకపట్టుదలగాఉన్నందున చర్చలు విఫలించినట్లు ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. నాల్గున్నర లక్షలకుంది ఉద్యోగులకష్టనష్టాలను ప్రభుత్వం అవగాహనచేసుకోడానికి నిరాకరించినట్లయిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనకన్నకు డి. ఏ. ఇమ్మనడం మాని ఉద్యోగులుకు దాను నిబంధనకి ఇచ్చే డి.ఏ. అయినా కనీసం ఇమ్మని కోరుతున్నా ప్రభుత్వం అంగీకరించలేదని ఒక ప్రకటనలో తెలుపబడింది

డి.ఏ. నష్టపరిహారభత్యం మున్నగు వని దయాదాక్షిణ్య పూర్వకంగా ఇస్తున్న వాటివలే ప్రభుత్వంఅభిప్రాయపడుతున దనీ ఈస్పష్టిమారి ఉద్యోగులకు ఆదాయ వ్యయికలుగకుండా జాగ్రతవహించాలని గమనించాలనీ ఉద్యోగుల సంఘాల ప్రకటనలోనుంది

మార్చి మూడో వారములో పని మానివేతకు తేదీని వారంరోజుల్లోనిర్ణయించి ప్రభుత్వానికి తెలుపుతాము.

ముఖ్యమంత్రి వివరణ

నిబ్బంది సంఘాల ప్రతినిధులు నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కూడా కలిసినప్పుడు ఆర్థిక మంత్రితో చర్చల సందర్భంగావచ్చిన సూచనలన్న ఆకర్షకమైన సూచనను ముఖ్యమంత్రి పరిశీలించడానికి ఈ పాయింటు ప్రత్యేకముగా మంత్రిమండలి సమావేశమైనది- అనంతరం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విలేకరులతో ముచ్చటిస్తూ కాసేపు సూచనచేసినట్లుతెప్పారు. అయితే ఆయన సూచన ఎంత డి.ఏ ఇస్తామని అంగీకరించినట్లో వెల్లడించబడలేదు-

చర్చలు విఫలించినట్లేనా అన్న ప్రశ్నకాయన తమ వద్దన ఇంకా చర్చలకు అవకాశాలున్నాయన్నారు- తమ డిమాండ్లను ప్రతిపాదించే ముందు ఉద్యోగులైనా రాష్ట్రపరిస్థితులన్ని సహేతుకంగా ఆలోచించాలని ముఖ్యమంత్రి అన్నారు-

ప్రభుత్వ ఆహార విధానంపై రాజ్యసభలో విమర్శలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

నేడు రాజ్యసభలో నలుబది నిమిషాల సేపు ప్రభుత్వఆహార విధానాన్ని సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆహార ధాన్యాల గుత్త సేకరణను అమలు పరచలేకపోయిందని కొని రాష్ట్రాలు ఆహార కార్పొరేషన్ పనిలో ఆటంకాలను సృష్టిస్తున్నాయని సుబ్రహ్మణ్యం ఆహార ధాన్యాలకై వివిధ దేశాలను బిచ్చమెత్తడం సరిగాలేదని పలువురు సభ్యులు విమర్శించారు.

రానున్న ఐదు సంవత్సరాలలో దేశం ఆహార రంగములో స్వయము సమృద్ధతను సాధించగలదని పూర్తి దేశాన్ని ఆహార విషయంగా ఒక యూనిట్‌గా చూడాలనుటకు తాము గూడా అనుకూలురమేనని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విమర్శకులకు సమాధానమిస్తూ తెలిపారు ఈతడవ వర్షాలుసరిగా కురవక తీవ్రమైన కాటక పరిస్థితులు ఏర్పడగా ప్రస్తుత క్లిష్ట పరిస్థితిని ఏలా నివారించడమా అన్నదే నేటి ప్రశ్న అని అన్నారు. శ్రీ ఎస్. కె. వైశంపాయన్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ సుబ్రహ్మణ్యం దేశంలో 52 మాత్రమే మిగులు జిల్లాలున్నాయని, ఆహార ధాన్యాల ఉత్పత్తినిపెంచే అవకాశాలుగల ప్రాంతాలకు తోడ్పడడానికి ప్రత్యేకచర్యలు తీసుకొనబడుతున్నాయన్నారు.

భూపేశ్‌గుప్త అర్జున్ అరోరా ఇ. కె.గుజరాత్ భారత ఆహార కార్పొరేషన్ నిర్వహణపై ప్రశ్నల వేశారు కేంద్రప్రభుత్వం తనవద్దగల వివరాలు పాతిపదికగా ఆయా రాష్ట్రాలలో వండే పంటల మదింపు వేసి లభింపగల మిగులు ధాన్యాన్ని రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించి నిర్ణయించినదని ఆహారమంత్రి తెలిపారు. రాష్ట్రప్రభుత్వాలు ఆహారధాన్యాల గుత్త సేకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నాయి ఆహారకార్పొరేషన్‌కు ధాన్యసేకరణలో ఎందుకు అడ్డు వస్తున్నాయని భూపేశ్‌గుప్త అడిగారు. మిగులు రాష్ట్రాలు తమవద్ద మిగులుగా లభించే ఆహార ధాన్యాలను కేంద్ర నిలవలకు ఇస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వాలు తమవిషయంలో తమబాధ్యతలను సక్రమముగానే నిర్వర్తిస్తున్నాయన్నారు ఆహారమంత్రి.

విల్సన్ మాస్కో చేరిక

కోసిగిన్‌తో వీట్నాం చర్చలు

మాస్కో, ఫిబ్రవరి 21

నాల్గురోజుల పర్యటనపై బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్‌విల్సన్ నేడుమాస్కో చేరారు-మాస్కోలో వాతావరణము సరిగాలేనందున ఆయన ప్రయాణము చేసిన విమానము మరో విమానాశ్రయములోదిది-కొనుకోవోవిమానాశ్రయంలో సాంగత మివ్వవచ్చిన రష్యా ప్రధాని కోసిగిన్ హడావుడిగా రెండో విమానాశ్రయానికి వెళ్ళారు-

కోసిగిన్-విల్సన్‌ల మధ్య వీట్నాం సమస్యపై చర్చలు జరుగుతాయి.

ఏడు సంవత్సరాల తాళములో రష్యా పర్యటనకు వచ్చిన తొలి బ్రిటిష్ ప్రధాని విల్సన్.

కాశీవిశ్వవిద్యాలయం సంఘటనలపై ప్రధాని హామీ

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

బనారస్ విశ్వవిద్యాలయం ఆవరణలో ఇటీవల పోలీసులు హద్దులుమీరి ప్రవర్తించారని నేడు లోకసభలో పలువురుసభ్యులు విమర్శించారు.

ఫిబ్రవరి 8న కాశీ విశ్వవిద్యాలయములో పోలీసులు జులుం జరిపారనే వార్త ఆధారంగా లోకసభలో శ్రీ హేమ్‌కారువా ప్రవేశపెట్టిన తాత్కాలిక తీర్మానంపై చర్చ జరుగుతుండగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మధ్యలో జోక్యం కలుగచేసుకొన్నారు- తాను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రితో శ్రీమతి సుచేతకృపాలనీతో ఈ విషయాన్ని ప్రస్తావించి సభ్యులఆందోళనను వెల్లడించి అవసరమయినచర్య తీసుకొనేట్టు చూస్తానని ప్రధాని హామీ ఇచ్చారు-

అటెన్షన్ తీర్మానంపై చర్చ జరుగుతుండగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మధ్యలో జోక్యం కలుగచేసుకొన్నారు- తాను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రితో శ్రీమతి సుచేతకృపాలనీతో ఈ విషయాన్ని ప్రస్తావించి సభ్యులఆందోళనను వెల్లడించి అవసరమయినచర్య తీసుకొనేట్టు చూస్తానని ప్రధాని హామీ ఇచ్చారు-

ఆహార పాలిటెక్నిక్‌ల నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

ప్రతిరాష్ట్రంలోను కేంద్ర పాలిత ప్రాంతములోను ఒక్కొక్కటిచొప్పున ఇరువది ఆహార పాలిటెక్నిక్‌లను దశలవారీగా నెలకొల్పుటకు ప్రభుత్వము ఉద్దేశిస్తున్నదని నేడు రాజ్య సభలో ఆహారశాఖ స్టేటుమంత్రి వి. గోవింద మీనన్ తెలిపారు.

ఇట్టి ఆహార పాలిటెక్నిక్ ఒకటి లక్నోలో పని చేస్తున్నదని త్వరలో అహ్మదాబాద్ కెగ్లూర్ కలమస్పరి పాండిచ్చేరిలో నాల్గు పాలిటెక్నిక్‌లు ఏర్పరచబడుతాయని మిగతా15పాలిటెక్నికులు ఎచ్చటెచ్చట ఏర్పరచాలో తర్వాత నిర్ణయింపబడుతుందని శ్రీ మీనన్ సూచించారు.

వస్త్రోత్పత్తిలో భారత దేశానికి అగ్రస్థానం

ఉత్పత్తిలో 30 వంతులు ప్రపంచంలోకెల్ల నాణ్యమైనదని వాణిజ్య మంత్రి వివరణ

జైపూరు, ఫిబ్ర 21

వస్త్రపరిశ్రమలో భారతదేశము అగ్రస్థానంలో ఉన్నదని చెప్పవచ్చని భారత వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయిషా అన్నారు-

భారత దేశంలో ప్రస్తుతం 7వందల మిల్లులున్నాయనీ, దేశములో తయారయ్యే వస్త్రంలో సూరింట 30 వంతులు ప్రపంచ ఉత్పత్తిలోకెల్ల నాణ్యమయినదనీ మంత్రి చెప్పారు-

పోదాం మిల్లు మిల్లుకు ప్రారంభోత్సవం జరుపుతూ భారత పరిశ్రమలలో వస్త్ర పరిశ్రమ అగ్రగామి అని శ్రీ షా చెప్పారు-

ఒక మిల్లు ఆర్థిక ఒడుదుడుకులలో పడినా, సరిగా నడుపబడకపోయినా, ప్రభుత్వం చూస్తూ ఊరుకోక ఉద్యోగుల ఉపాధిదృష్ట్యా, దేశ ఉత్పత్తి దృష్ట్యా దానిని ప్రభుత్వమే పూనుకొని నడుపుతుందని వాణిజ్య మంత్రి అన్నారు.

భారత దేశంలో తయారయిన వస్త్రయంత్రాలను వినియోగించుమని మిల్లు యజమానులకు మంత్రి విజ్ఞప్తి చేశారు-

ఐదవ ప్రణాళికాంతానికి మిల్లుల సంఖ్య వెయ్యికి పెరుగుతుందని, వాటికి కావలసిన వస్త్ర ఉత్పత్తిని శాస్త్రీయ పద్ధతులపై కొనసాగించాలని అన్నారు-

1965వ సంవత్సరము ఆర్థికముగా గడ్డు కాలమనీ, యుద్ధము, కరువు పరిస్థితులను ప్రభుత్వము ఎదుర్కొనవలసి వచ్చినదనీ వచ్చే సంవత్సరము పరిస్థితి మెరుగవుతుందనీ వాణిజ్య మంత్రి అన్నారు.

....

లఢక్‌లోని రక్షణ ఏర్పాట్లలో మార్పులేదు

రాజ్యసభలో శ్రీ చవాన్ హామీ

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

భారత-పాక్ మధ్య జరిగిన 1949 నాటికాల్పుల విరమణ ఒప్పందం ఆధారంగా కాశ్మీర్‌లో మనసాయుధదళాలనుతగ్గించడంవల్లనైనాకు విరుద్ధంగా లద్దాక్‌లో మనంచేసిన సైనికఏర్పాట్లలో ఏమార్పుతము రుప్పుండదని నేడు రాజ్యసభలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ హామీఇచ్చారు-

శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయ్, శ్రీ జగత్ నారాయణ్ ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానికి జవాబుగా రక్షణమంత్రిపై ప్రకటనచేశారు-

మానవైక్యతకు సాహితీ పరుల కృషి

సాహిత్య అకాడమీ బహుమతి ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

మానవైక్యతా సాధనకు సాహిత్య వేత్తలు కృషి చేయాలని భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ అన్నారు,

సాహిత్య అకాడమీ బహుమతి ప్రదానోత్సవంలో ప్రసంగిస్తూ, మానవ జిజ్ఞాసకు సాహితీ పరులు నూతన మార్గం చూపాలని రాష్ట్రపతి అన్నారు ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మికధర్మం మలినమవుతున్న ఈ రోజుల్లో, సాహితీ పరులు ఈ అవాంఛనీయ పరిణామాన్ని అపటమే కాక, మానవ జాతికి విశ్వాసం, ఉత్సాహాలను కలుగ చేయాలని డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

1965వ సంవత్సరంలో సాహిత్య అకాడమీ బహుమతులు పొందిన వారిలో ముగ్గురు తప్ప మిగిలిన వారంతా బహుమతులను స్వయంగా స్వీకరించారు, మిత్రమంజరి రచయిత శ్రీ రాయప్రోలు సుబ్బారావు కూడా ఈ సందర్భంలో బహుమతిని స్వీకరించారు

భారత ఉపఖండానికి కమ్యూనిస్టు చైనా ప్రమాదం లేదు

పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో భావన

కరాచీ, ఫిబ్రవరి 21

కమ్యూనిస్టులు చైనా ప్రమాదాన్ని గ్రహిస్తేనే పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయము చేస్తామన్న అమెరికా సూచనను పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో విమర్శిస్తూ, ఈ ఉపఖండానికి అట్టి ప్రమాదము లేదన్నారు-

పాకిస్తాన్ విదేశాంగ విధానాన్ని పరిమితముచేసే సూచనలను తాము అంగీకరించమనికూడాభుట్టోఅన్నారు:

కమ్యూనిస్టు చైనా ప్రమాదాన్ని పాకిస్తాన్ చక్కగా గ్రహించినదని అమెరికా ఉపాధ్యక్షులు చేసిన ప్రకటనపట్ల వీరు విస్మయాన్ని వెల్లడించారు.

కమ్యూనిస్టు చైనా వల్ల భారత ఉపఖండానికి ప్రమాదమున్నదని తాము యింతవరకు భావించటము లేదనీ, ఈదృక్పథములో ముందుఎట్టి మార్పుఉండబోదనీ అన్నారు. 1962 లో భారతచైనాల సంఘర్షణ జరగటం ఆ సమయములో అమెరికా భారతదేశానికి ఆయుధ సహాయము చేయటం జరిగినవాటినుండి ఇదే వైఖరిని తాము ప్రదర్శిస్తున్నట్లు భుట్టో చెప్పారు.

భారత్-పాక్ పోరాటం వల్ల 3లక్షలకు పైగా నిర్వాసులు

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

ఇటీవలి భారత్-పాక్ సంఘర్షణల వల్ల మూడులక్షలమందికిపైగా ప్రజలు నిర్వాసితులైనారని నేడు లోకసభలో పార్లమెంటు వ్యవహారాల స్టేటుమంత్రి శ్రీజగన్నాథరావు వెల్లడించారు.

జమ్మూ-కాశ్మీర్ నుండి రెండువందల లక్షల మంది తరలి రావలసివచ్చింది. పంజాబ్ నుండి యాభై వేలమంది, రాజస్థాన్ నుండి 6వేలమంది నిర్వాసితులైనారు.

ప్రస్తుతం - జమ్మూ-కాశ్మీరుకు చెందిన నిర్వాసితులైన ప్రజలలో యాభై వేలమంది తమ స్వగృహాలకు తిరిగి వెళ్ళిపోయారని ఫిబ్రవరి 25 న సైనికులాంఛనాల ఉపసంహరణ పూర్తి కాగానే పంజాబ్‌లోని గ్రామాలకు మిగతా నిర్వాసితులు కూడా తిరిగి వెళ్ళిపోగలరని శ్రీరావు వివరించారు

6 వ వారం

అందాలరాణి రాజశ్రీ, నవయువకుడు శోభన్‌బాబు నటించిన మేటి చిత్రం. అనన్య సామాన్యమైన సన్నివేశాలు, ఘనానా హత్యలతో నిండినగాథా చిత్రం.

గౌరి ప్రొడక్షన్స్:

లోగుట్టు పెరుమాళ్ళు కెరుక

దర్శకత్వం: కె. ఎస్. ఆర్. దాస్

నిర్మాత: వై. వి. రావు

సంగీతం: కోదండపాణి

నిరూపణ: ఎస్. భావనారాయణ

తారాగణం: శోభనబాబు, గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, పేకేటి, కె. వి. ఎస్. శర్మ, రాజశ్రీ, గీతాంజలి, వాణిశ్రీ.

అశోక్ అలంకార్

హైదరాబాద్ నికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

8 వ వారం:

మార్కండేయ- వరంగల్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

19వ వారం

హృద్యమైన సంగీతంతో వినోదాన్నిచ్చే ఉత్తమ చిత్రం

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఈస్ట్‌మన్ కలర్)

(పరోక్షానులకు మాత్రమే)

దర్శకత్వం: సంగీతం:

రాజానవాతే శంకర్ జైకిషన్

నౌరంగ్- హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

ప్రకాష్ అమర్ దాయా

గుల్బర్గా బాల్లా

శారద-నాందేడ్

—విజయ రిలీజ్

6వ వారం

సువర్ణా ఫిల్మ్స్:

ఆట బొమ్మలు

(తెలుగు)

దర్శకత్వం: జి. విశ్వనాథం

సంగీతం: కోదండపాణి

తారా: ఎస్. వి. రంగారావు, కాంతారావు, రమణారెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, జి. వరలక్ష్మి.

దీపక్- హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

మరియు

రాజరాజేశ్వరి [illegible]

-ఎస్. ఎస్. ఎ. వి.

కాంద్ర విజ్ఞానము నం॥

ఫాల్గుణ శుద్ధ విదియ

బుధ 8-వ పూర్వాభాద్ర రా 7-26

తె వ 6-1 నుంచి

(శాలివాహనశకము : 3-12-1887)

22-2-1966 మంగళ వారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

22ఫిబ్రవరి 1966 మంగళవారం

ఆహార పరిస్థితి

—(o)—

దేశములో కరువు ఉండదని, కరువు కాటకాలవలన ప్రజలు తిండిలేక చనిపోవడము జరుగదని మొన్న మద్రాసులో మాట్లాడుచు కేంద్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తమ గాఢవిశ్వాసాన్ని ప్రకటించినారు. కేంద్ర ప్రభుత్వ ఆహార శాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఆశించినట్లు దేశములో కరువు తొలగిపోయి, తిండి లేని కారణాన కొందరు అకాల్గులు చనిపోవడము వంటి సంఘటనలు జరుగకపోయినచో అందరికిని అమితమైన సంతోషము కలుగగలదు. ప్రస్తుతానికి కరువు, కాటకాలకంటె మించిన సమస్య మరొకటి లేదు మనకు; అందరికి తిండి దొరుకడమన్నదే యీరోజుటి అత్యంత ప్రధానమైన విషయము. అందుచేత, కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మద్రాసుతో యెంతో గాఢంగా విశ్వసించినట్లు కరువు లేకపోయినచో యిప్పటికి మనకు ఒక బృహత్తరమైన సమస్య పరిష్కారమైనట్లే!

కాని దేశములోని వివిధ ప్రాంతాల నుండి మనకు అందుచున్న వార్తల ప్రకారము ఆహారపరిస్థితి శ్రీ సుబ్రహ్మణ్యం విశ్వసించినంత సంతృప్తికరముగా కనుపించుట లేదు. కేరళలో యిప్పుడు అల్లరులు, అరాజకచర్యలు లేకపోయినప్పటికిని అక్కడ ఆహార సమస్య శీఘ్రతలేకపోలేదు; మొన్న మద్రాసులో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించినట్లు కేరళ రాష్ట్రమంతటిలోను యీ రోజు రేషనింగ్ అమలు జరుగుచున్నది; మొత్తము రాష్ట్రములో రేషనింగ్ అమలు జరుగుచున్న రాష్ట్రము కేరళ ఒక్కటే. అందువలన ఆహార ధాన్యాల సరఫరాలో యెక్కడ, యేమాత్రము ఆలస్యము జరిగినా, అవకతవకలు జరిగినా తిరిగి కేరళలో అసాంఘికశక్తులు ఆందోళనను రెచ్చగొట్టెడి అవకాశమున్నది. బెంగాల్‌లో ప్రత్యేకించి యిరువది నాలుగు పరగణాల ప్రాంతములో ఆహార పరిస్థితి తీవ్ర స్వరూపాన్ని దాల్చిన విషయాన్ని మనము అంగీకరించక తప్పదు; ఆహారము విషయములో బెంగాల్ గూడ కేరళవంటి సమస్యగానే తయారు కాగలదు. ఒకటి రెండు రోజుల క్రిందట మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన ఒక ప్రకటన ప్రకారము మధ్యప్రదేశ్‌లో పోలీసు బలానికి రేషన్ అందించడము గూడ సమస్యగానే తయారయినట్లు తెలియుచున్నది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో గూడ కొన్ని ప్రాంతాలు ఆహార ధాన్యాల కరువును యెదుర్కొనుచున్న విషయాన్ని విస్మరించలేము.

గడచిన రెండు దశాబ్దాల కాలములో యిటువంటి ఆహార సమస్య యెన్నడు గూడ యేర్పడలేదని, యీనాటి మన ఆహార సమస్య చాల క్లిష్టమయినదని కేంద్ర ఆహార మంత్రి మొన్న మద్రాసులో పత్రికా ప్రతినిధులకు తెలిపినారు. ఆహార ధాన్యాల దిగుమతిని అధికము చేసి, మార్కెట్‌లోనికి మరింత ఆహార ధాన్యాన్ని విడుదలచేసి యీ కరువు సమస్యను అరికట్టవచ్చునని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఆశిస్తూ పడినారు. కాలాన్కాలిక ఉపశమనముగా యింతకంటె మంచి మార్గము మరొకటి లేదు. అయితే విదేశాలలో, ప్రత్యేకించి అమెరికాలో మన ఆహార సమస్య మీద జరుగుచున్న దుష్ప్రచారము మనకు అవమానకరముగా నున్నది; యీ విషయాన్ని ప్రభుత్వము గమనించవలసి యుండును. కనీసము కొత్త పంట వచ్చేడి సమయానికైనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయముతో ఆహార ధాన్యాల సేకరణ, సరఫరాలకు సంబంధించి నంతవరకు పటిష్టమయిన, సమర్థవంతమయిన విధానాన్ని అమలు పరచినచో ప్రస్తుత సమస్య శీఘ్రతగ్గగలదు.

కృత్రిమ గంధకం తయారీ అవకాశాలు

ఆంధ్రప్రదేశ్, మైసూర్‌లలో విరివిగా ముడిసరుకులు

మద్రాసు, ఫిబ్రవరి 21

కృత్రిమగంధకాన్ని ఉత్పత్తిచేయటానికి భారతదేశంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి.

అసలు గంధకానికి ప్రపంచంలోనే నేడు కొరత ఏర్పడింది. ఎరువులు, సెంట్లు తయారుచేయటానికి గంధకం అత్యంత అవసరమైనది. ముఖ్యంగా భారతదేశంలోని ఎన్నో పరిశ్రమలకు గంధకం జీవనాధారమని చెప్పాచ్చు.

భారతదేశంలో గంధకం ప్రత్యేకముగా లభించే శాఖలు బహుతక్కువ. ఎక్కువగా ముడిఖనిజాలలోనే ఇది లభిస్తుంది. కారణముగా కొన్ని లోహ పరిశ్రమలకు ఇది ఒకానొక ఉపపరిశ్రమే అయింది. అదిగాక లభించే గంధకం దేశఅవసరాలలో అయిదుశాతంగూడా ఉంటుందో ఉండదో మనదేశ పరిశ్రమలకు కావలసిన గంధకాన్ని మాటికి మూరుపాళ్ళు విదేశాలనుంచే దిగుమతి అవుతున్నది.

కృత్రిమగంధకాన్ని ఉత్పత్తి చేయటానికి కావలసిన ముడి పదార్థాలు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ప్రాంతం (కృష్ణా జిల్లాలోనూ) మైసూరు రాష్ట్రములోని హాన్సేట్ ప్రాంతంలోను మృద్ధిగా లభిస్తుంది. హాలెండ్‌కు చెందిన భూగర్భశాస్త్రనిపుణుల సహాయంతో ఉత్పత్తి చేయటానికికొందరు పరిశ్రమలవారు యోచిస్తున్నారు. సెంటుల ఉత్పత్తి చేయటంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన హాలెండ్ సెంటులకు కావలసిన గంధకానికి బదులు కృత్రిమగంధకాన్ని తయారుచేసి ఉపయోగిస్తున్నది.

ధాతురసాయన ద్రవ్యపరిశ్రమల అభివృద్ధి కమిషన్

హైదరాబాదులో మార్చి 11 నుండి జరుగనున్న ధాతు రసాయన ద్రవ్య పరిశ్రమల అభివృద్ధి కమిషన్ వారి సమావేశంలో కృత్రిమ గంధకాన్ని దేశములో ఉత్పత్తి చేయటానికిగల అవకాశాల్ని గురించి చర్చించగలరని ఆ సంఘ సభ్యులు మేజర్ యస్. ఎ. హకీం యు.పి.యస్ ప్రత్యేక విలేఖరికి చెప్పినారు. మనదేశములో భారీ రసాయనిక ద్రవ్యాల లోటు ఉందని కారణముగా పరిశ్రమలను దేశములో నెలకొల్పటానికిగానువిదేశాలతో చాల కాలముగా చర్చలు జరుగుతున్నవని ఆయన అన్నారు. సువాసననూనెలను తయారుచేయటానికి సానుకూలమైన వాతావరణం అవకాశాలూ ఉండి మనం ఉన్నత ప్రమాణాలుగల నూనెలను తయారుచేయలేకపోతున్నామని జరుగనున్న సమావేశంలో ఈవిషయం గూడా తమప్రస్తావించుతానని మేజర్ హకీం అన్నారు.

(యు.పి.యస్.)

1966-67 రాష్ట్ర బడ్జెటు వివరాలు

(మొదటిపేజీ తరువాయి)

(8) కింది పద్దులకింద అధికమైన కేటాయింపులు:

(అ) జిల్లాపరిషత్తులకు, పంచాయతీ సమితులకు బోధనా గ్రాంట్లు రూ. 56 లక్షలు

(ఆ) రోడ్ల నిర్వహణ రూ. 50లక్షలు

(ఇ) హైదరాబాదు పురపాలక సంఘానికి గ్రాంటు రూ. 10లక్షలు

(ఈ) పాఠశాలల, కళాశాలల కట్టడాలకు గ్రాంట్లు రూ. 21లక్షలు

(ఉ) రోగులకు ఆహారం, మందులతో సహా హాస్పిటల్స్ అవసరాలు రూ 89లక్షలు

రెవిన్యూ మిగులు: 1965-66లో రెవిన్యూ తరుగు రూ. 18.51 కోట్లు వుంటే, వచ్చే సంవత్సరపు అంచనాల ప్రకారం రూ. 61లక్షల మిగులు వుండవచ్చునని అనుకుంటున్నాం.

పెట్టుబడి వినియోగం: 1966-67లో పెట్టుబడి వినియోగపు ముఖ్యాంశాలు:

నీటిపారుదల:

	(రూ. కోట్లు)
నాగార్జునసాగర్ ప్రాజెక్టు	8 20
కర్నూలు-కడప కాలవ	0 12
తుంగభద్ర ఎగువ కాలవ	1.98
పోచంపాడు ప్రాజెక్టు	1.20
కాండవ జలాశయం	0 48

విద్యుచ్ఛక్తి

ఎగువసీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం 2.48

శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి పథకం 4 50

జలిమెల అనకట్ట 1.75

ఈవిద్యుచ్ఛక్తి పథకాలుగాక, ఇంకా కొన్ని పథకాలు ఉన్నాయి. వీటిని రాష్ట్రవిద్యుచ్ఛక్తిసంస్థ నిర్వహిస్తుంది అందుకుతగినకేటాయింపును బడ్జెటులు అడ్వాన్సులకింద చేర్చటం జరిగింది ఈ పథకాలు:

దిగువ సీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం, కొత్తగూడెం థర్మల్ పవర్ స్కీమ్, రామగుండం థర్మల్ పవర్ స్కీమ్.

పరిశ్రమలు:

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధిసంస్థ (రూ. కోట్లు) 1 05

పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలు (రూ. కోట్లు 0 42

అప్పులు: ఇప్పటి ఆర్థికసంవత్సరపు అనుభవందృష్ట్యా వచ్చేయేడాది బహిరంగ మార్కెటు ద్వారా అప్పులు ప్రభుత్వ విషయంలో రూ. 9,5 కోట్లకు, రాష్ట్రవిద్యుచ్ఛక్తి సంస్థ విషయంలో రూ 28కోట్లకు పరిమితం చేయాలని ప్రతిపాదించబడింది. వీటికి అదనంగా కేంద్ర ఋణసహాయం, భారత జీవితబీమా సంస్థలాంటి సంస్థల నుంచి ఋణాలు లభించుతాయి. వచ్చేయేడాది మొత్తంమీద స్థూలముగా అప్పులు సుమారు రూ. 75-24కోట్లు వుండవచ్చు- ఇందులో రూ. 36-68 కోట్లు పాత ఋణాల చెల్లింపునకు పోగా, పెట్టుబడి కార్యక్రమాలఖర్చుకు రూ- 38 61కోట్లు మిగులుతాయి-

డిపాజిట్లు, ఋణాలు వగైరా: డిపాజిట్లు, ఋణాలు. చెల్లింపు, సస్పెన్స్ వగైరాల వ్యవహారాల మూలంగా నికరంగా రూ- 12 40 కోట్ల రాబడి వుండవచ్చు-

రొక్కపు నిలువ: రూ- 23 02 కోట్ల తరుగుతో ప్రారంభమయ్యే ఈ సంవత్సరం రూ- 11-68కోట్ల తరుగుతో ముగియవచ్చు- అంటే రాష్ట్రం మొత్తం ఆర్థిక పరిస్థితి రూ- 11-84 కోట్ల మేరకు మెరుగు పడుతుందన్న మాట- మన పెట్టుబడి విషయంలో ఇంకా మనకు కొంత గిల్టు-ఎడ్జెడ్ సెక్యూరిటీలువున్నాయి. భారతరిజర్వు బ్యాంకు నుంచి కాలాన్కాలికముగా అడ్వాన్సులను పొందటానికి ఇదిసాయపడుతుంది ప్రస్తుతము అలా అందుబాటులో ఉన్న సెక్యూరిటీల విలువ రూ. 6 05 కోట్లు ఉంటుంది. ఇక మిగతా రొక్కపు తరుగు నిలవను ఖర్చులో తగ్గింపు కోసము. ఆదాయములో అభివృద్ధి కోసము చేసే ప్రయత్నాలవలన భర్తీ చేసుకోవలసిఉంటుంది.

ప్రజా ఋణము 1967 మార్చి ఆఖరుకు మొత్తము ప్రజాఋణం బాధ్యత సుమారు రూ. 462 కోట్లు ఉంటుంది.

చిన్న పొదుపు ఉద్యమం

గడచిన కొలది సంవత్సరాలలో వివిధ జాతీయ పొదుపు పథకాలకింద లభించిన మొత్తాలు నికర వసూళ్ళ వివరాలు దిగువన పేర్కొనబడినై :-

		(రూ. కోట్లు) మొత్తం	నికరం
1961-62		18 76	2 87
1962-63		18.42	(-)0.18
1963-64		14 25	2 44
1964-65		14 84	1.27
1965-66	(1965 డిసెంబరు చివరి దాకా)	13.78	2.08

ఆంధ్రప్రదేశ్‌లాంటి రాష్ట్రం విషయములో ఈ ఫలితాలు ఏమంత సంతోషావహకరంగా లేవని నా ఉద్దేశం. గౌరవ సభ్యులుకూడా నాతో అంగీకరిస్తారనే నా నిశ్చయము. కొన్నిఇతర రాష్ట్రాలు, ముఖ్యముగా మహారాష్ట్రము గ్రామీణ ప్రాంతాలలోనూ, పారిశ్రామిక కార్మికుల విషయములోనూ పొదుపు ఉద్యమాన్ని బాగా వైతన్యవంతము చేసినై.

చిన్నపొదుపు ఉద్యమాన్ని జయప్రదము చేయాలంటే అందుకు రెండు విషయాలే అవసరం-(అ) వ్యక్తికుండే ఆర్థికశక్తి (ఆ) వ్యక్తికి పొదుపు చేయాలనే కోరిక ఉండటము, పొదుపు చేసే అలవాటు ఉండటము మహాలానోబిస్ సమితి నివేదికలో ద్యోతకమైనట్లు, ఆదాయపు పంపిణీ వర్ధతి ఎలా ఉండంటె, తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన వ్యక్తికి పొదుపు చేయగలశక్తి, అవకాశం పరిమితమై ఉంది. అయితే పొదుపు చేయాలనే ప్రవృత్తి ఆనేక మానసిక కారణాలపై ఆధారపడి ఉంది కనుక, ప్రభుత్వము చిన్న పొదుపు ఉద్యమాన్ని మరింత వైతన్యవంతము చేయటానికి ఉపక్రమించాలనుకుంటోంది.

మూడవ పరిణామిక సమీక్ష

మూడవ పంచవర్ష ప్రణాళిక చివరి సంవత్సరంలో ఉన్నాము. ఇది 1966 మార్చి ఆఖరుకు పూర్తి అవుతుంది. వివిధ పద్దుల కింద మొదటి ప్రణాళికలో రూ. 94 97 కోట్లు రెండవ ప్రణాళిక రూ 188 60కోట్లు ఖర్చు చేశాం మూడవ ప్రణాళికలో రూ. 860.71 కోట్లు ఖర్చుచేస్తున్నాం.

మూడవ ప్రణాళిక వినియోగం మొత్తం రూ. 860.71 కోట్లనుదిగువ సూచించిన విధంగా సమీకరించుకొనటము జరిగింది.

(రూ. కోట్లు)

1. ఇప్పటి రెవిన్యూలనుంచిమిగులు 12.60 2 కొత్తపన్నులనుంచి రాబడి 47 16 8 ప్రభుత్వ సంస్థలు, ప్రజా సంస్థలు సేకరించే మార్కెటు అప్పులు 68 20 4 చిన్న పొదుపు వసూళ్ళలో వాటా 7.49 5 రిజర్వులనుంచి తీసుకోటం వగయిరాలతో సహా అమాంకాపాకు పెట్టుబడి వసూళ్ళు 5 07 6 రాష్ట్ర రంగంలో సమీకరించుకొనే మొత్తంవనరులు (1 నుండి5మొత్తం) 180 52 7 కేంద్ర సహాయం 220 19 మొత్తం 860.71.

1965 66 వార్షిక ప్రణాళిక

మొత్తంలో రూపొందించిన1965-66 వార్షిక ప్రణాళికలో రూ. 100.88 కోట్ల వినియోగం ఉద్దేశించబడింది. కాని ఏడాది గడుస్తున్నకొద్దీ వాస్తవ సహాయం



బుధవారం ఫిబ్రవరి 28

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉ: 6-30 వందేమాతరం. 6-40 అం-వా. 6-45 భక్తిరంజని. 6-55 సూక్తి ముక్తావళి. 7-00 తె-వా. 7-15 లలితసంగీతం. 7-30 గానసుధ. 7-45 సి.ఎస్. రామలింగం: సితార్. 8-00 అం-వా. 8-15 సంగీత సంధ్య. 8-30 వి. సావిత్రీదేవి. 9-00 విసారసమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ). 12-05 విసారసమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము. (విజయవాడ నుండికేంద్రం), 1-00 మహిళా సమాజం. 1-30 అం-వా. 1-40 హిం-వా. 1-50 తె-వా. 2-00 హైదరాబాద్ లేవలె. 2-01 కన్నడ లోకి తలకు. 2-10 ఉ-వా. 2-20 సి.ఎస్. రామలింగం: సితార్. 2-30 విసార సమాప్తి.

సా: 5-30 స్థానిక విపకటనలు. 5-35 లలితసంగీతం. 5-50 పద్య పఠనము. 6-00 అం-వా. 6-05 విపాంతీయ వార్తలు (ఉర్దూ). 6-15 విపాంతీయ వార్తలు. 6-25 విపస్తుతాంశం. 6-30 వ్యావసాయిక విషయాలు (విజయవాడ నుండి కేంద్రం) 7-00 తె-వా. 7-15 లలిత సంగీతం. (హైదరాబాద్ నుండి కేంద్రం), 7-30 సంగీత శిక్షణ. 7-45 వయొలిన్: నిలయవిద్వాంసుడు. 8-00 అం-వా. 8-15 హిం-వా. 8-30 హైదరాబాదు వలె. 9-00 విసారసమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు 12-15 వార్తలు-వ్యాఖ్యలు. 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 మహిళాసమాజం (హైదరాబాదునుండి కేంద్రం). 1-30 అం-వా. 1-40 హిం-వా. 1-50 తె-వా. 2-00 విసారసమాప్తి.

సా: 5-30 స్థానిక విపకటనలు. 5-35 లలిత సంగీతం (హైదరాబాద్ నుండి కేంద్రం). 6-00 అం-వా. 6-05 వాద్యబృందం. 6-15 విపాంతీయ వార్తలు. 6-25 విపస్తుతాంశం. (హైదరాబాదు నుండి కేంద్రం). 6-30 వ్యావసాయిక విషయాలు. 7-00 తె-వా. 7-15 దీక్ష. 7-25 ముఖ్య విపకటనలు. 7-30 మన లోకవిషయార్థాలు-మార్పులు విపసంగం: వేటూరి శంకరశాస్త్రి: 7-40 ఈ నెల పాట. 7-45 లలిత సంగీతం: ఎం.ఎస్. రామారావు. 8-00 నాటిక (మద్రాసు నుండి కేంద్రం). 8-30 చిత్రతరంగిణి. 8-55 విపస్తుతాంశము. 9-00 అం-వా. 9-15 ఢిల్లీ నుండి కేంద్రం. 9-25 విరామ సంగీతము. 9-45 అమృతవర్షిణి: ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్. 10-30 అం-వా. 10-35 విసారసమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై.)
(హైదరాబాద్ మాత్రమే)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె. 7-45 విసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె. 9-00 విసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై.)
(హైదరాబాదు మాత్రమే)

11-45 వీణ: నిలయవిద్వాంసుడు. 12-05 విసారసమాప్తి.

మ: 12-30 హైదరాబాదు ఎ వలె. 1-00 వాతావరణ సూచన. 2-01 వీణ: నిలయ విద్వాంసుడు. 2-30 విసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

సా: 5-30 హైదరాబాద్ ఎ వలె. 7-00 తె-వా. 7-15 హైదరాబాద్ బి వలె. 9-15 ఆంగ్లంలో. 9-30 హైదరాబాదు ఎ వలె. 9-45 వి. సావిత్రీదేవి. 10-30 హైదరాబాద్ ఎ వలె. 10-35 విసార సమాప్తి.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అసంతృప్తికరం

రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిచే గత సంవత్సర సమీక్ష

హైదరాబాదు, ఫిబ్రవరి 21

గత సంవత్సరపు మొదటిభాగంలో రాష్ట్రపు మామూలు ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగానే వుందని కాని తరువాత పాకిస్తాన్ ఘర్షణ ఫలితంగానూ, దేశంలోనూ, రాష్ట్రంలోనూ వానలు కురువకపోవటం ఫలితంగానూ ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బతిన్నదని రాష్ట్ర ఆర్థిక మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి నేడు శాసనసభలో 1966-67 సంవత్సరపుబడ్జెటు అంచనాలను ప్రతిపాదిస్తూ తెలిపారు.

ఆర్థిక మంత్రి రాష్ట్ర ఆర్థికపరిస్థితిని ఇంకా ఇలా సమీక్షించారు: రక్షణ కార్యక్రమాలవలన, మొత్తం ఆర్థిక, ద్రవ్యవనరులు తగ్గిపోవటంవలన అభివృద్ధి ప్రణాళికలుకూడా మొత్తము మీద దెబ్బతిన్నాయి సంఘర్షణజరుగుతున్న ప్రాంతాలకి కొంత దూరముగా వున్నప్పటికి, ఈ అనుకోని సంఘటనల వలన ఏర్పడినక్లేశాలను, సమస్యలను ఆంధ్రప్రదేశ్ కూడా తగురీతిన పంచుకొన్నది.

వాతావరణపరిస్థితులు: రాష్ట్రమంతటా రెండు వర్షఋతువులూ వ్యర్థమయినట్లు చెప్పవచ్చు. ముఖ్యముగా ఈశాన్యవర్షాలు కురవకపోవటము విచక్షణీయమని చెప్పాలి. తత్ఫలితముగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అహారపు పంటలకు, డబ్బు పంటలకు రెండింటికి తీవ్రనష్టం కలిగింది ఆంధ్రలోని అనంతపురం, చిత్తూరుజిల్లాలు, తెలంగాణాలోని ఖమ్మం, నల్గొండజిల్లాలు మరీ నష్టపడినాయి.

పారిశ్రామిక ఉత్పత్తి: జాతీయ అత్యవసరపరిస్థితి, వరదకి సౌకర్యాల విషయంలో ప్రతిబంధకాలు, తయారయిన సరుకుల రవాణాలో ఇబ్బందులు.... ఇవన్నీ ఉన్నా 1965 లో పారిశ్రామిక ఉత్పత్తి 1964లో కన్నా అధికంగావుంది. అనేకపరిశ్రమల్లో ఉత్పత్తి సాధారణంగా పెరుగుదలనే సూచించింది.

కార్మిక పరిస్థితి: కార్మిక పరిస్థితి గత సంవత్సరంకన్న కొంత మెరుగ్గా వుంది. గత సంవత్సరంలో పని ఆగిపోయిన సందర్భాల సంఖ్య 120 వుంటే ఈసంవత్సరం అసంఖ్య 118 మాత్రమే. 1964లో ఈవిధముగా 84 882 మంది కార్మికులు పనిని ఆపటము జరిగితే, 1965లో 31,084 మంది మాత్రమే పనిని ఆపటం జరిగింది గత సంవత్సరములో నష్టమైన కార్మిక-రోజులు 5,17,894 1965లో 4,91,780 రోజులు మాత్రమే.

ఉద్యోగ పరిస్థితి: ఉద్యోగాల పరిస్థితి కూడా బాగానేవుంది. కొన్నిచోట్ల ప్రభుత్వ అధీనంలో ఉద్యోగ నియామకాలకు ఏర్పాట్లు చేయబడినాయి. ఇందుమూలముగా పరిస్థితిమెరుగైంది. గత సంవత్సరం ఉద్యోగాలు పొందిన వారి సంఖ్య 20,769 1965 లో 28,888 మంది ఉద్యోగాలనుసంపాదించుకున్నారు. ప్రయివేటు రంగములో కూడా ఉద్యోగాల సంఖ్య పెరిగింది- 1964లో 1841 మందికి, 1965 లో 2,811మందికిఉద్యోగాలుదొరికినాయి-

టోకుధరలు: గత సంవత్సరముతో పోల్చిచూస్తే, 1965లో టోకు ధరల సూచిక ఆటూఇటుగా, మితముగా ఉంది. ఉదాహరణకు ప్రభుత్వం అనుసరించిన నిబంధనల ఫలితంగా ధాన్యం, గోధుమ ధరలు తగ్గుముఖం చూపినై. కాని తెల్లజొన్న, జొన్న, రాగి, పప్పు ధాన్యాల విషయంలో ధరలు పెరిగినై. పంచదార చెరకు ధర సూచిక 16 శాతం తగ్గింది. కాని పంచదార ధరలు 0.9 శాతం పెరిగినై. నూనె విత్తుల ధరలుకూడా పెరిగినై - కొబ్బరివిషయములో 40 శాతం, వేరుశెనగ విషయములో 20 శాతం. ఇక మిగతా వస్తువుల టోకు ధరల విషయంలో ధరల ధోరణులు మిశ్రమముగా ఉన్నాయి. కొన్ని సందర్భాలలో పెరుగుదల, కొన్ని సందర్భాలలో తరుగుదల.

1965 60లో రాష్ట్ర ఆర్థికస్థితి ఇంతకుముందు నేనెన్నినట్లు 1.4-66న మనకు రూ.6.18కోట్ల రొక్కం నిలవవుంది. కాని ఇప్పుడు ఈసంవత్సరము రూ. 28.02కోట్ల తరుగు నిలవతో ముగుస్తుందని అనుకుంటున్నాం. అంటే మొత్తం రాష్ట్రఆర్థిక పరిస్థితి రూ. 29 15కోట్ల మేరకు క్షీణించిందన్న మాట. ఇందుకు ముఖ్యకారణం రివిన్యూ తరుగుదలలోని పెరుగుదల వివరించిన అంచనాల ప్రకారం తరుగుదల రూ. 6.70కోట్లనుండి రూ. 18.51కోట్లవరకు ఉంటుంది మిగతా ఇబ్బందులు దిగువ సూచింపబడిన పరిస్థితుల మూలంగా ఏర్పడినై:

1). కిందటి విద్యుచ్ఛక్తి పథకాలకైవాటి ప్రాముఖ్యం దృష్ట్యా రూ.7.4 కోట్లను కేటాయించాం. అయితే తమనవోయం రూ.8కోట్లకు మాత్రమే పరిమితమైఉంటుందని కేంద్రప్రభుత్వం సూచించింది. అందువల్ల ఈ పద్దుకింద రూ. 4.4కోట్ల తరుగుదల ఏర్పడింది.

కొత్తగూడెం థర్మల్ విద్యుచ్ఛక్తి పథకం మొదటిదశ రూ.2 4 కోట్లు.

శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు రు.4 0 కోట్లు-

ఎగువసీలేరు థర్మల్ పథకం మొదటి దశ రు.1.0కోట్లు

2). చిన్ననీటిసాగుపద్దుపై పెట్టబడి వినియోగాన్ని రూ18 26 కోట్లనుంచి రూ 28.26 కోట్లదాకా పెంచమని ప్రణాళిక సమితి రాష్ట్ర ప్రభుత్వానికి 1962లోనే సలహాయిచ్చింది. మూడవ ప్రణాళికా విషయములో ఇదివరకే కేంద్రప్రభుత్వం చేస్తానని మాటఇచ్చిన సహాయానికి అదనముగా రూ 7 కోట్లను సమకూర్చటానికయి ప్రణాళిక సమితి ప్రయత్నిస్తుందని అనుకొన్నాము. మిగతా రూ 8 కోట్లను రాష్ట్రప్రభుత్వప్రణాళికలోనర్దుబాట్లు చేసుకొని సమకూర్చుకోవాలి. ప్రణాళిక మొదటి నాలుగేళ్ళలో సుమారు రూ.21కోట్లదాకా ఖర్చు పెట్టగలిగాం. ఇక మిగతా రూ 7 26 కోట్లను యీ ఏడాది ఖర్చుపెట్టాలి అయితే యీ అదనపు మొత్తాన్ని సమకూర్చలేమని కేంద్రప్రభుత్వము తెలియజేసింది. ఎంతో నచ్చజెప్పాక ఈ విషయములో కేంద్రప్రభుత్వం సహాయాన్ని రూ 4 కోట్లు పెంచటానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది. ఇందుమూలముగా చిన్ననీటిసాగుపద్దుకింద రూ 8 కోట్ల తరుగుదల ఏర్పడింది.

3). ఆయా నీటిసాగు ప్రాజెక్టుల కింద ఆయకట్టును అభివృద్ధి చేయటానికయి చేసిన కేటాయింపును రూ 1 29కోట్లనుంచి రూ 2.49కోట్ల దాకా పరిమితంచవలసివచ్చింది. అంటే అదనముగా రూ 1.14 కోట్లను ఖర్చుపెట్టవలసి వుంటుంది. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకోవలసివుంటుంది.

4). దేశంలోని ద్రవ్య పరిస్థితులు సంతృప్తికరంగా లేకపోవటము మూలముగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యుచ్ఛక్తిసంస్థ మొదట్లో అనుకొన్న ప్రకారం బహిరంగ ఋణాలను సేకరించే ప్రయత్నాన్ని విరమించుకోవలసి వచ్చింది. ఈ రెండు ఋణాల కింద నికరపు వసూళ్ళలో రూ 8.9 కోట్ల తరుగుదల ఏర్పడింది.

నిరక్షరాస్యతను తొలగించుటే ప్రాథమిక విద్యాలక్ష్యం

- సర్వీసు ట్రయినింగు అభ్యర్థుల సభలో విద్యాశాఖ డైరెక్టరు పర్యసంగం

హైదరాబాదు, ఫిబ్ర 21

రాష్ట్ర విద్యాపీఠంవారు జనవరి పదవతేదీన ప్రారంభించిన ఇన్ సర్వీస్ ట్రయినింగు కోర్సు నిన్న ముగిసింది ఈకోర్సుకు 66 గురు ఆఫీసర్లు హాజరైనారు.

ఈ సందర్భంలో జరిగిన వట్టిపదానోత్సవంలో రాష్ట్రవిద్యాశాఖ డైరెక్టరు శ్రీ రాజగోపాల్ ప్రసంగిస్తూ ప్రాథమిక విద్యాధ్యేయం అవిద్యను తొలగించేదిగా ఉండాలని అన్నారు. విద్యా పర్యవేక్షణాలు పెరగాలంటే క్లాసులో జరిగే విద్యాలోధన శక్తి వంతమయినదిగా ఉండాలని అన్నారు. బోధనాపరికరాలు, ఇతర సౌకర్యాలు లేకపోయినా ఉపాధ్యాయులు ఇదే ధ్యేయంతో కష్టపడి పనిచేయాలని జీవకారుణ్య దృక్పథంతో విద్యాలయాలలో మధ్యాహ్న భోజనసౌకర్యాలను ఏర్పరచాలని కూడా శ్రీ రాజగోపాల్ సూచించారు.

విద్యాసీఖం డైరెక్టరు శ్రీ సి.వి. రావు పర్యసంగిస్తూ ఇన్ సర్వీసు ట్రయినింగును గూర్చి వివరించారు.

ట్రయినింగుకు హాజరయినవారిలో ఇద్దరు, ఇన్ సర్వీసు ట్రయినింగుకోర్సు ప్రాముఖ్యాన్ని వివరించారు.

ఈసందర్భంలో ట్రయినింగ్‌కు హాజరయిన అభ్యర్థులు తయారు చేసిన బోధనా పరికరాల ప్రదర్శనం ఒకటి ఏర్పాటు చేయబడింది.

5) ప్రణాళికావసరములో తరుగుదల-రూ 10 88కోట్లు.

దేశము ఎదుర్కొంటున్న ఆర్థిక రాజకీయ పరిస్థితుల ప్రభావం కూడా చాలావరకు 1965 66 సవరించిన అంచనాలపై ప్రసరించింది. ప్రభుత్వ ఖర్చులో పొదుపు చేయటానికి ఆర్థిక వనరులను సమీకరించుకొనటానికి తగు విధానాలను రూపొందించటం జరిగింది. వీటిలో కొన్నిటిని గురించి మాత్రము చెపుతాను.

అ) కియారంగములో పరిశోధన అవసరమైన సందర్భాలలోతప్ప అదనముగా కొత్త ఉద్యోగాలను నిషేధించటంతోపాటు అన్ని ఆఫీసుల సిబ్బందిలో 100కి 10పాళ్ళ మేరకు తగ్గింపుచేయాలని ఉత్తర్వులు జారీ చేయటం జరిగింది అలా ఏర్పడే మిగులు సిబ్బందిని సివిల్ సప్లయి వగైరా శాఖల్లో నియోగించటము జరుగుతుంది.

ఆ) ఆఫీసుల అత్యవసర ఖర్చులు వగైరాలకింద కూడా ఖర్చును 10 శాతానికి తగ్గించాలని ఆదేశించటము జరిగింది.

ఇ) మోటారుకార్ల కొనుగోలును ఆవశ్యకతనుబట్టిగానూ ఇప్పటికార్లపై పెట్రోలు వగైరా ఖర్చును అదుపులో పెట్టవలసిందనీ వివిధ శాఖలకు తెలియజేయటం జరిగింది.

ఈ) ఇంకా ప్రారంభించని కట్టడాల నిర్మాణాన్ని వాయిదా వేయటము అప్పుడే పనిజరుగుతున్న సందర్భాల్లో ఖర్చువేగాన్ని తగ్గించటం.

భారతదేశ తేయాకు పరిశ్రమ

మద్రాసు, ఫిబ్రవరి 21

తేయాకు ఉత్పత్తిలో, ప్రపంచములో ప్రథమస్థానాన్ని పొందిన భారతదేశం ద్వితీయ స్థానాన్నిపొందిన సింహళతో పోటీకి నిలవాల్సివుంది.

భారతదేశం 1958లో 6034 లక్షల టన్నులు మాత్రమే తేయాకు ఉత్పత్తి అయింది. ఇది క్రమంగా 1955 లో 7056 లక్షల టన్నులకు, 1964లో 8200 లక్షలటన్నులకు పెరిగింది 1964 లో ఉత్పత్తి అయిన తేయాకులో సగం అనగా 4100 లక్షల టన్నులు విదేశాలకు ఎగుమతిచేయబడింది

భారతదేశంలో మొత్తం 8000 తేయాకు తోటలున్నాయి. దేశంలో ఉత్పత్తయ్యే తేయాకులో సగంపైగా అస్సాం తోటలు పండిస్తున్నాయి. ప్రపంచ ప్రసిద్ధికెక్కిన డార్జిలింగ్ టీ మనదేశ ఉత్పత్తిలో 25శాతం పైగా ఉంటుంది. రుచిలోనూ నాణ్యతలోనూ, పరిమళంలోనూ డార్జిలింగు తేయాకుకు సాటి, మనదేశంలో నేపాలీ నీలగిరితేయాకు మిన్నా ప్రపంచంలో మరిలేదు

ప్రపంచంలో తేయాకును భారతదేశం సింహళం చైనా జపాన్ ఇండోనేషియా పాకిస్తాన్, సోవియటు యూనియన్ లు మాత్రమేఉత్పత్తిచేస్తున్నాయి ప్రపంచములో అధికంగా తేయాకును ఉత్పత్తి చేసేది భారతదేశం, సింహళం అతి తక్కువఉత్పత్తిచేసేదిపాకిస్తాన్, రష్యా.

విదేశాలకు తేయాకు ఎగుమతులను అభివృద్ధి పరచటానికిగాను భారత తేయాకు బోర్డువారు పాశ్చాత్యదేశాలనిటిలోనూ తమ కేంద్రాల్ని నెలకొల్పారు ఐరోపాఖండం నిదేశదేశాలలో నిర్వహించబడుతున్న కేంద్రాలకు, ముఖ్య కార్యాలయం బ్రసెల్స్ లో నెలకొల్పబడి న్యూయార్క్ లోనూ లండన్‌లోనూ ప్రత్యేక కేంద్రాలు నిర్వహించబడుతున్నాయి. పాశ్చాత్యదేశాల వారితో తేయాకు పుచ్చుకొనే అలవాటులను వృద్ధిచేయటానికి తేయాకు విరివిగా అమ్ముడు పోవటానికి అవకాశమున్న సాధనాలన్నిటిద్వారా విఫలప్రచారం చేయుటకు ఈ తేయాకుబోర్డు కేంద్రాలవారి లక్ష్యం.

అయితే మధ్య తేయాకు పాశ్చాత్య దేశాలలో కోకోల్లలు, కాఫీలకు జరిగే విశేష ప్రచారాన్నేతట్టుకోవలసి వొచ్చింది. తట్టుకుంది గూడా 1960 కిలో పైగా తలకు 60 గ్రాములు తేయాకు వినియోగించే పశ్చిమజర్మనీ నేడు తలకు 120 గ్రాముల తేయాకును వినియోగించడం జరుగుతున్నది అయితే ప్రస్తుతం పశ్చిమజర్మనీలో క్లాకుటీ (పాలులేని తేనీరు) అధిక ప్రచారాన్ని పొందిందని దక్షిణభారత దేశంలోని తేయాకుతోటల్ని సందర్శించటానికి వచ్చిన పశ్చిమ జర్మనీ తేయాకు ప్రతినిధివర్గం వారు చెప్పడం జరిగింది.

గత 11 నెలలలోనూ పశ్చిమజర్మనీ భారతదేశం నుంచి 88 లక్షల కిలోగ్రాముల తేయాకును దిగుమతిచేసుకుందని అదే కాలంలో సింహళము నుంచి 20 లక్షల కిలోగ్రాముల తేయాకును దిగుమతి చేసుకొన్నదని పశ్చిమ జర్మనీ టీ కౌన్సిలు ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ ఎర్ హార్డు క్లాస్ వివరించారు.

దక్షిణభారత దేశంలోని తేయాకు తోటల్ని సందర్శించిన ఈ ప్రతినిధివర్గం అస్సాం తేయాకు తోటల్ని గూడా వీక్షించి ఢిల్లీమీదుగా ఫిబ్రవరి 25 వ తేదీ మాస్కో చేరుకుంటారు రష్యాలో తేయాకు తోటల అభివృద్ధి పథకాల్ని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం వారు స్వదేశానికి మరలి వెళ్ళుతారు.

(యు, పి. యస్.)

15వ సంయుక్త వారం

నేడే చూడండి

దమ్మారదా

సాగర్ సెలెక్టు
హైదరాబాద్ లాలాగూడ
ఆటలు: 3-15 6-00, 9-30
—వాణి రిలీజ్

6వ సంయుక్త వారం
ఎన్. ఎన్. ఎ. ఫిల్మ్స్:
సౌండ్ ఆఫ్ ఆవాజ్
(ఈస్ట్‌మన్ కలర్)

తా: జాయ్‌ముఖర్జీ, సైరాబాను.
దర్శకత్వం: సుబోధ్ ముఖర్జీ
సంగీతం: నౌషాద్
రాయల్ ఆషా
హైదరాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-30
నటరాజ్ - సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
-కమలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

25-2-66 శుక్రవారం సా॥ 2-30 ప్రారంభం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ పునర్జన్మ (తెలుగు)

నిర్మాత: ఎ. వి. సుబ్బారావు
దర్శకుడు: కె. ప్రత్యగాత్మ
తా: ఎ. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, పద్మనాభం, సూర్యకాంతం.

అజంతా - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
-నవయుగ

నేడే చూడండి: నేడే చూడండి:
ఇయర్ పిక్చర్స్: ప్రచండభైరవి
దర్శకత్వం: సి. ఎస్. రావు
సంగీతం: పెండ్యాల
తా: శాంతారావు, రాజనాల, బాలయ్య, రాజసులోచన, వాసంతి.
కిరణ్ - హైదరాబాద్
ఆటలు: 6-15, 9-30,
-ఉషా రిలీజ్

14వ సంయుక్త వారం

ప్రభాత్ (హైదరాబాద్) ప్యారడైజ్ (సికింద్రాబాద్)
ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45, 9-30.
రామా (వరంగల్) ఆలోక్ (నిజామాబాద్) వెంకటలక్ష్మి (ఖమ్మం)
కిష్ణమహాల్ - జాగార్లమసాగర్
-ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

నేడే చూడండి

మొనగాళ్లకు మొనగాడు

కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు నివాస్ - వరంగల్
ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్
అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైజెస్
-చిదుదల నవయుగ

వేలకొలది హృదయాలు ఒక్కటిగా స్పందిస్తున్నాయి.
చిన్న చిన్న వాగులు సాగర గర్భంలోకి ప్రవహిస్తున్నాయి.

విభిన్న జాతులతో కూడిన నేటి మన సంఘం కూడా యిలాగే ఉంది. ఈ మన సంఘం స్వాతంత్ర్యాన్ని గలిగి ఉంటే శాంతి సౌజన్యాలతో జీవిస్తోంది. ఈ సంఘముకోసం పాటుబడి పోరాడటం, నిలబెట్టడం అవసరం. జ్ఞాపకముంచుకోండి. ఈ సంఘానికి మీరెంత ప్రధానమో మీ పొరుగువారు కూడా అంత ప్రధానమే.

భారతదేశం ఒక్కటే
భారత జాతి ఒక్కటే

ప్రకటన

నిజాం దక్కన్‌లో మహాత్మాగాంధీ రోడ్, సరోజినీదేవిరోడ్ల విస్తరణ పని కొరకు 8-2-66 తేదీన ప్రచురించిన యీ కార్యాలయపు టెండర్ నోటీసు నం. 186/EW4 తేది. 7-2-66లో కొంతభాగపు మార్పు టెండర్ స్వీకరించుటకు నిర్ణయించియున్న ఆఖరు తేది. 21-2-66ను కొన్ని అనివార్య కారణాలవల్ల 24-2-66 సా॥ 3-00 గం. వరకు పొడిగించబడినది.

అడిషనల్ సిటీ ఇంజనీర్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, నిజాం దక్కన్ డివిజన్

ప్రకటన

మెసర్స్: వి. ఆర్. & కంపెనీ

(వంగపల్లి రామయ్య అండ్ సన్స్)

1-8-16, మహంకాళివీధి (కలాసిగూడ)

నిజాంద్రాబాద్-3 ఆం. ప్ర. వారిని

స్టేట్స్‌మన్

ప్రొడక్ట్సుకు

(ఇంక్స్, గమ్, సీలింగ్ వాక్స్, కొవ్వొత్తులు, డిస్టిల్డువాటర్)కు

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా

(హైదరాబాద్, నిజాం దక్కన్ నగరములు మినహా)

నియమించినామని తెల్పుటకు సంతసించుచున్నాము.

తయారీదారులు:

ది ఇంక్ ఇండస్ట్రియల్ కోపరేటివ్ వర్క్సు సెంటర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నిర్వహణ

నెం. 1 న్యూలోయిగూడ, నిజాం దక్కన్, ఫోన్: 72517

(VISTAS)

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది: 21-2-1966

వాయిదా వేయబడిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశమును చార్మినార్ మున్సిపల్ కార్పొరేషన్‌హాలులో 26-2-66 శనివారం సా॥ 3-00 గం. జరిపి దిగువ అంశములు చర్చించబడును.

ఎజెండా నెం. 10 తేది 19-11-65 యొక్క 5 నుండి 39, 42 నుండి 63 మరియు 65 అంశములు.

ఎజెండా నెం. 11 తేది 26-11-65 యొక్క 66 అ.శం.

కార్యదర్శి



తా॥ ఎన్.టి. రామారావు, భానుమతి, శాంతారావు, అంజలి, గుమ్మడి, హరనాథ్, జమున, బాలయ్య రాజనాల, వాసంతి, ప్రభాకరరెడ్డి, ముక్కామల, ఎల్. విజయలక్ష్మి.

ప్యాలెస్ * అంజలి

హైదరాబాద్ నిజాంద్రాబాద్

ఆటలసమయాలు:

2-15, 6.00, 9-30 | 10-30, 2-15, 6-00, 9-30

గురువారంవరకు అంజలి - నిజాంద్రాబాద్‌లో ప్రతిరోజు 4 ఆటలు

(PIONEER) —ఉషా రిలీజ్

25-2-66 శుక్రవారం మ॥ 12-30 కు గొప్ప విడుదల

న్యాయంకొరకు ప్రతివారు పోరాడినమహత్తర విషాదాత్మక చిత్రం.

సర్గం చిత్రాన్:

* ఇన్సాఫ్ *

(కొంత భాగం హైదరాబాద్‌లో తీయబడింది)

తా: పృథ్వీరాజ్, దారాసింగ్, ప్రవీణ్ చౌదరి ఆజాద్, ఇందిర, సుందర్, టున్‌టున్, జానీవిస్కీ, నిరంజన్ శర్మ, కామెడి, అమర్, హెలెన్, లలితాపావర్, షేరి.

దర్శకత్వం: రాధాకాంత్

సంగీతం: ఉషాఖన్న

అశోక్ హైదరాబాద్ | ఆషా (శాలిబండ) హైదరాబాద్ | మనోహర్ నిజాంద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30 9-30

మరియు మెజిస్టిక్-జాల్నా —ఆగస్ట్ పిక్చర్స్ రిలీజ్

అధికాహారోత్పత్తికి రైతుకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

(యు.పి.యస్.) దేశములోనగటు ఉత్పత్తి ప్రమాణాలను మించి ఆహార ధాన్యాలను అధికముగా పండించే ప్రతి రైతుకు రొక్కం రూపములో సబ్సిడి ఇవ్వటానికి ప్రభుత్వం యోచిస్తున్నది. ఇందువలన ఆహార ధ్యాన్యాలను అధికముగా పండించటానికి ప్రతి రైతుకూ ఉత్సాహము కలుగుతుందని అధికోత్పత్తికి తను ఎక్కువగా చేస్తున్న వ్యయము రొక్కం రూపములో ప్రభుత్వంనుండి వస్తున్నదనే సంతృప్తి కలుగుతుందని భావించబడుతున్నది.

1966-67 రాష్ట్రబడ్జెట్

(రెండవ పేజీ తరువాయి)

1966-67లో ఉత్పాదకతనిచ్చిన 8 పండల మె.వా. పెంచటానికి వీలవుతుందని అనుకుంటున్నాం వివరాలు:

	మె. వా.
ఎగువసీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం	120
కొత్తగూడెం థర్మల్ పథకం- రెండవ యూనిట్	60
కొత్తగూడెం థర్మల్ పథకం- రెండవదశ	120
మె. వా.	800

దిగువనూచించిన ప్రసారమార్గాలు, సబ్ స్టేషన్‌ల పనులు కొనసాగుతున్నాయి.

కి. వి. మార్గం	
కడప-మద్రాసు సరిహద్దు	220
ఎగువసీలేరు-కొత్తగూడెం	220
ఎగువ సీలేరు-విశాఖపట్నం	220
వరంగల్-హైదరాబాద్	132
కడప-చిత్తూరు	132
కర్నూలు-శ్రీశైలము	132

గాజువాకవద్ద నాగార్జునసాగర్ వద్ద 220 కి. వి. సబ్ స్టేషన్.

వీటిలో చాలా పథకాలను రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ అమలు జరుపుతోంది. వీటికిగాను ప్రభుత్వం రూపాయలు 17.53 కోట్లదాకా తగిన ఋణపు పెట్టుబడిని ఈసంస్థకు సమకూరుస్తుంది.

ఈసంస్థ తన పనులు ద్వారానూ, బహిరంగ మార్కెటు నుంచి, తదితర ఋణాలద్వారానూ రు 6 కోట్ల దాకా ఇందుకదనముగా సమీకరించుకోగలుగుతుందని అనుకుంటున్నాము-

1966-67లో	700
గామాలకు	13,500

వ్యావసాయిక పంపుసెట్లకు విద్యుచ్ఛక్తిని విస్తరింపచేయాలని ప్రతిపాదించబడింది.

ఎంతో కష్టంతో విద్యుచ్ఛక్తి సంస్థ విద్యుచ్ఛక్తి సప్లయిను నిర్వహించగలుగుతోంది. 20 మె.వా. శక్తిగల రెండుగాస్ టర్బైనెట్లను రోజుకు ఒక్కదినమయములో రెండు మూడు గంటల బదులు సుమారు 20 గంటలు పనిచేయించటంవల్ల ఈ పని సాధ్యమౌతోంది. ఈ సెట్లను పనిచేయించటానికయ్యే ఖర్చు చాలా ఎక్కువ. విద్యుచ్ఛక్తి సంస్థ యిందుమూలముగా సుమారు రూ 1.8 కోట్లను నష్టపడవలసి వస్తుంది- మాచ్‌కుండ్, నిజాంసాగర్ ప్రాంతాలలో అనావృష్టి ఫలితముగా ఉత్పాదనశక్తి క్షీణించటం వలన ఇటీవల విద్యుచ్ఛక్తి వినియోగంలో 30శాతం తగ్గింపుచేయబడింది-

పరిశ్రమలు

గడచిన కొలది సంవత్సరాలుగా రాష్ట్రంలో పరిశ్రమలు ఎలాఅభివృద్ధి చెందుతోంది గౌరవసభ్యులకు తెలుసు- భారత్ భారీ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు, సింథెటిక్ డ్రగ్స్, హిందూస్తాన్ మెషీన్ టూల్స్‌లాంటి కేంద్రప్రభుత్వ రంగానికి చెందిన ప్రాజెక్టుల విషయములో గత సంవత్సరం ఉత్పత్తి ప్రారంభమైంది- స్వర్గీయ లాల్ బహద్దర్ శాస్త్రి మొదటి ప్రాజెక్టుకు గడచిన డిసెంబరులో ప్రారంభోత్సవం చేశారు- ఇంకా ఎన్నో ప్రాజెక్టులు ఆలోచనలో ఉన్నాయి- వాటిలో అత్యంత ముఖ్యమైనది అణుశక్తి ప్లాంటుకోసం ఎలక్ట్రానికు సరికరాలను, తదితర సాధనాలను తయారు చేసేందుకయి అణుశక్తి సంఘంవారు ఏర్పాటుచేయబోయే భారీప్లాంటు. ఈ సందర్భంలోనే కీర్తిశేషులు అణుశక్తిసంఘపూర్వ అధ్యక్షులు డా॥ హోమి, తె. భాభా మన రాష్ట్రంచూడవచ్చారు. ఇక్కడ వున్న వసతులను చూసి బాగా తృప్తి చెందారు, ఈ సందర్భంలో ఈ మహా వైజ్ఞానికవేత్త స్మృతికి మనంతోహార్లు అర్పిద్దాం. మనదేశంలో అణుశక్తి కార్యక్రమానికి వారు అధినేతలుగా వుండటమేకాక, మన తరంవారిలోఒక నవీన వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించటానికి సహాయపడ్డారు.

పల్లికు రంగపు అయిదవ ఉక్కు ప్లాంటును విశాఖపట్నంలో ఏర్పాటు చేయించటానికి రాష్ట్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల గురించి గౌరవ సభ్యులకు తెలుసు. విశాఖపట్నం ఇందుకు అనువయిన ప్రదేశం. కాగా ఎ.ఎ. సి. బృందపు ఉన్నతస్థాయి నివేదికలు కూడా ఇందు కనుగుణముగా సిఫార్సులు చేశారు. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఇదే నిర్ణయానికి రాగలదని ఆశించదం. మరి స్వర్గీయ ప్రధాని శ్రీలాల్ బహద్దర్ శాస్త్రిగారు ఈ విషయంలో మనకు మాట యిచ్చారు. అందుమూలముగా కూడా మన నమ్మకం, విశాఖపట్నంలో ఉక్కు ప్లాంటు ఏర్పడటం త్వరలో తథ్యము అనే నమ్మకం మరింత బలపడుతోంది.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికొంత సంతృప్తికరంగా వున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ అభివృద్ధి వేగంగాని, విధానంగాని పూర్తిగా సంతృప్తికరముగా లేవు. హైదరాబాదు, విశాఖపట్నము, విజయవాడ, కొత్తగూడెంలాంటి కొలది జిల్లాలు ఇలాంటి నగర ప్రాంతాలకు మాత్రమే పారిశ్రామికాభివృద్ధి చాలా వరకు పరిమితమైవుంది- ఇలాంటి పరిమిత విధానం ఫలితంగా పారిశ్రామికాభివృద్ధియొక్క ప్రభావం ఆర్థికవ్యవస్థపై రాష్ట్రమంతటా ప్రసరించలేదు- ప్రభుత్వం పరిశ్రమలను వివిధప్రాంతాలలో సాధ్యమైనంత వికీర్ణంగా ఏర్పాటు చేయాలని భావిస్తోంది- ఇందు నిమిత్తమై పారిశ్రామిక ప్రాంతాలను అభివృద్ధిపరచేందుకై రాష్ట్రంలో ని ముఖ్యనగరాల్లో విస్తార ప్రాంతాలను చేకరించాలని ఉద్దేశిస్తోంది- ఇలాంటి విధానంద్వారా కొత్త "అభివృద్ధి కేంద్రాల"ను నెలకొల్పటానికి వీలవుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది- ఈవిధంగా పరిశ్రమలు రాష్ట్రంలో మరింత సమానరీతిలో వ్యాప్తిచెందుతాయి-

అధునిక కవికి అవసరగుణం

రాసిక్యంకన్న ధయిర్యమేనని శ్రీ ముకురాల రామారెడ్డి

జడ్చర్ల, ఫిబ్ర 21

తెలుగు భాషాసమితి వార్షికోత్సవ సందర్భంగా నిర్వహింపబడిన సారస్వత గోష్ఠికి ప్రారంభకులుగా శ్రీ ము. రామారెడ్డి ఇటీవల నవ్యాంధ్ర సాహిత్యాన్ని గూర్చి ప్రసంగించారు. శ్రీ రామారెడ్డిగారు పాత కొత్తల మేలు కలయికను సమీక్షిస్తూ మారుతూన్న సామాజిక విలువలకూ అభిరుచులకూ అనుగుణంగా ప్రయోజనాత్మకమయిన సాహిత్యసృష్టికొనసాగవలెనని కవులు కాల్పనిక జగత్తులో విహరించడంమాని హేతుబద్ధమైన వాస్తవిక దృష్టినలవరచుకొనవలెనని సత్యదర్శకమైన కవిత్వాన్ని వాయడానికీ, వినడానికీ నవ సమాజంలో రసికత్వంకన్నా ధయిర్యం ఎక్కువ అవసరమనీ, ఇంకా కవిత్వమున్నది కొన్ని ప్రత్యేకమైన ఉద్దేశాల ప్రచారం కొరకు సాధనముగా వినియోగపడక సార్వకాలీనమూ సార్వజనీనమూ అయిన సత్యాలను ప్రదర్శించవలెనని శ్రీ ము. రామారెడ్డిగారు ఉపన్యసించారు. ఇంకా వారు తిరుపతి వేంకటకవులు, గురజాడ, కవిరాజు మొదలు వారలనుండి ఆధునిక వచనగేయకవుల వరకూ ఆంధ్ర సాహిత్యములో వచ్చిన అనేకమయిన మార్పులను సంఘటిస్తూ కవిత్వమన్నది ప్రపంచకలోనయినా ఉండవచ్చునని నిత్యచేతనాపోషకమైనవి అయిన సాహిత్యంలో మార్పులు సహజమనీ ప్రతినూతన కవి ఒక నూతన ఉద్యమానికి కారణభూతు డౌతున్నాడనీ సమాదయుడైన సాహితీవేత్తలు ప్రతిఅభివృద్ధికరమైనమార్పునూ ఆహ్వానించి ప్రోత్సహించవలెననీ అభిభాషించారు. తర్వాత తె. భా. స. సేవను ప్రశంసిస్తూ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మణ స్వామి ఉపన్యసించారు.

సారస్వత గోష్ఠి తర్వాత జరిగిన కవితాగోష్ఠిని పారంభిస్తూ కవిత-మాట్ విశ్వవాఙ్మయ సత్యనారాయణ అంతేవాసి శ్రీ గంధం నాగేశ్వరరావు గురుదేవులపై తాము వ్రాసిన కవితను పఠించారు.

"పెట్రో కెమికల్" పరిశ్రమ అభివృద్ధి

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 21

(యు. పి. యస్.) చంచలమైన ప్రభుత్వ విధానాల కారణముగా దేశములో "పెట్రో కెమికల్" పరిశ్రమ, అభివృద్ధి చెందక కునికిపాట్లుపడుతున్నదని, ప్రభుత్వ విధానములో మార్పు రాకపోతే దేశ పారిశ్రామికాభివృద్ధి పెద్ద దెబ్బతింటుందని యూనియన్ కార్బైడ్ కంపెనీ డైరెక్టర్ డా॥ దారా వెల్లడించారు.

ఉక్కు, సిమెంట్, వస్త్ర పరిశ్రమల్లాగానే "పెట్రో కెమికల్" పరిశ్రమకుకూడా మంచి భవిష్యత్తుఉందని ప్రభుత్వము తగు శ్రద్ధ తీసుకుంటే గుజరాత్ ఐశ్వర్య రూపము పూర్తిగా మారిపోతుందని ఆయన అన్నారు.

దేశములో అల్యూమినియమ్, ఇత్తడి, రాగి తదితర లోహాల కొరత ఏర్పడటము వలన ప్లాస్టిక్ పరిశ్రమకు కూడా ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని పెట్రోకెమికల్, ప్లాస్టిక్ పరిశ్రమల్ని ప్రభుత్వము అభివృద్ధి పరచకపోతే దేశములో అల్యూమినియమ్, ఇత్తడి, రాగి, ఇత్యాది లోహాలకు కరువు ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

కీళ్లవాతం వ్యాధి పరిశోధనలలో నత్తల ఉపయోగం

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

కీళ్ళవాతం వ్యాధి నివారణ పద్ధతులను కనిపెట్టే కృషిలో నత్తలు బాగా ఉపయోగపడే అవకాశం కనిపిస్తున్నది. మానవ శరీరాల వలెనే నత్తల శరీరావయవాలు కలిసి ఉండడానికి కూడా "కొలాజెన్" అనే టిస్యూలు ఉపయోగపడుతున్నవి. "కొలాజెన్" ఓరకమైన మాంసకృత్తు పదార్థము. శరీరావయవాలను కలిపి ఉంచే టిస్యూలలో లోపంకారణంగా కీళ్ల వాతం వ్యాధి వస్తున్నదని చాలా మంది పరిశోధకులకు తెలుసు. కానీ పరిశోధనలు ఎంత విస్తృతంగా జరిగి ఉన్నప్పటికీ శరీరం యీ పదార్థాన్ని ఏ విధంగా తయారు చేస్తున్నదీ ఇంతవరకూ ఏమీ తెలియదనే చెప్పవచ్చు. దీనిని గురించి రెండు ప్రధాన సిద్ధాంతాలున్నవి. "సెల్స్" లోపలి భాగములో "కొలాజెన్" తయారవుతున్నదని ఆదిలో అనుకున్నారు. కానీ ఈ సిద్ధాంతం సరయినది కాదని ఆ తరువాత తెలిసింది. "సెల్స్" ఉపరితలంలో యీ పదార్థం తయారవుతున్నదనే సిద్ధాంతం వచ్చినది అయితే ఏవిధంగా తయారయ్యేదీ విదితం కాలేదు- మొత్తం మీద ఈ పదార్థము తయారయ్యే పద్ధతి ఇప్పటికీ మానవునికి అంతు చిక్కని రహస్యంగానే ఉన్నది.

ఈ పదార్థం శరీరములో తయారయ్యే పద్ధతిని తేల్చే పరిశోధనలు షెఫీల్డు విశ్వవిద్యాలయంలో డాక్టరు జియాఫీమిక్ ఇప్పుడు జరిగిస్తున్నారు. నత్తల శరీరంలో కూడా కొలాజెన్ ఉన్నదని వారి పరిశోధనలలో తెలిసినది. సెల్‌లోనే ఈపదార్థం తయారై ఏదో ఒక పద్ధతిలో బయటికివచ్చి శరీరావయవాలకు చేరుతున్నదంటున్నారు. ఈ వాదనను బలపరిచే దాఖలా లింతవరకూ దొరకలేదు

కొలాజెన్ మర్మాన్ని ఛేదించడానికి ఉపయోగపడే మొదటి ఉపాయమిది. ఈ విధంగా నత్త పరిశోధనాలయానికి ఉపయోగపడే అంతువైనది ఆకస్మాత్తుగా బలికిఉన్నన నత్తలమీద ఈప్రయోగాలను కొనసాగిస్తారు. కొత్త పరిశోధన పథకంలో నత్తల శరీరంలోని సెల్స్‌నుతీసి ప్రత్యేకంగా ఉంచి కూడా పరిశోధనలు జరుపుతారు. ఈ పరిశోధనలు జరిపే నిమిత్తం డాక్టరు మీక్‌కు అర్థ్రైటిస్ అండ్ రుమాటిజమ్ కౌన్సిల్ మూడు సంవత్సరాలు లభించే గ్రాంటు మంజూరు చేసినది.

శీతాకాలపు నత్తల శరీరములోని సెల్స్‌లో కొలాజెన్ చాలా ఉన్నదని ఇటీవల జరిగిన పరిశోధనలలో తెలిసినది. ఈ నత్తలు మందకొడిగాఉంటవి. చేసిన శాలంలో కనిపించే నత్తలలో కొలాజెన్ తక్కువ. అసలు ఉండదేమోకూడా!

ఉష్ణోగతను అదుపులో పెట్టడం ద్వారా కొలాజెన్ ఉత్పత్తిని అదుపు చేయడం సాధ్యమా? అనే అంశము గురించి ఇప్పుడు పరిశోధనలు జరుగుతున్నవి. సాధ్యమేనని ఈ పరిశోధనలు తేల్చితే పెద్ద జంతువులలో కొలాజెన్ తయారయ్యే పద్ధతిని కనిపెట్టడము సులభంకావచ్చు.

మోటారు కారు విడిభాగాల తయారీ

రాజకోట్, ఫిబ్ర 21

మోటారు వాహనాల నిర్మాణానికి కావలసిన స్పేర్ పార్టులను తయారు చేయటానికి చిన్నతరహా పరిశ్రమలకు ఎక్కువ అవకాశం వున్నదని హిందూస్థాన్ మోటార్స్ సేల్స్ మేనేజర్ శ్రీ జస్ జస్ వాలాయు, పి. యస్. ప్రత్యేక విలేఖరికి వెల్లడించాడు.

ప్రస్తుతం దేశములోని మోటారు వాహన నిర్మాణ పరిశ్రమకు 90 కోట్ల రూపాయల విడిభాగాలు అవసరము వుందని, ఈమొత్తం దినదినానికిఎక్కువ పటమేగాని తగ్గదని, కారణముగా దేశములోని చిన్నతరహా పరిశ్రమలకు మంచి అవకాశము ఉందని ఆయన అన్నాడు. చిన్నచిన్న విడిభాగాలకు గూడా విదేశాలమీద ఆధారపడటము వల్ల కాలమూ ధనమూ అనవసరంగా వెచ్చించటమే అవుతుందని, భారత దేశములో మోటారుకార్ల పరిశ్రమను నిలబెట్టటం, చిన్నతరహా పరిశ్రమల పైనే ఆధారపడి ఉందని మరువగూడదని ఆయన అన్నారు.

(యు-పి-యస్)

తాడేపల్లిగూడెంలో రోడ్డుప్రక్కశవం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 21

భీమవరం వుండి రోడ్డుమీదగల ఒక హోటలు సమీపములో ఈనెల 18 వ తేదీన యందగండి గ్రామానికి చెందిన తట్టయ్య అనువాతనిశవం పడివున్నది. శవ పరీక్ష చేయగా ఈతని మరణ రహస్యం ఏమిటో తెలియలేదు. కీకము సంవత్సరం ఇదే ప్రదేశములో ఒక మృతకళేబరం దొరికింది. అప్పుడు గూడా మరణకారణం తెలుసుకొనబడలేదు.

మాస్కోలో "శహర్ ఔర్ సప్నా" ప్రదర్శనం

మాస్కో, ఫిబ్రవరి 21

ఖ్వాజా అహమ్మద్ అబ్బాస్ తీసిన "శహర్ ఔర్ సప్నా" అన్న చలనచిత్రము మాస్కోలో, సోవియట్ దేశ ఇతర నగరాలలో ప్రదర్శింపబడుతున్నది.

"పరదేశి" అన్నచిత్రం తీసినప్పుడు అబ్బాస్‌తో కలిసి పనిచేసిన డైరెక్టరు వాసిలి ప్రొనిన్ "శహర్ ఔర్ సప్నా"ను గురించి మాట్లాడుతూ ఇలా అన్నారు: "సామాన్య ప్రజల జీవితాన్ని యథాతథముగా చిత్రించిన చిత్రముగా సోవియటు ప్రజలు గుర్తిస్తున్నారు. సామాన్య ప్రజలలో ఉండే స్నేహ, సౌభ్రాతృత్వాలు యీచిత్రములో చక్కగా చిత్రింపబడ్డాయి.

మానవత చక్కగా ద్యోతకమవుతున్న యీచిత్రం సోవియట్ ప్రజల హృదయాలను చూరగొంటున్నది.

ఆహార సమస్యా పరిష్కారానికి ఫార్వర్డుబ్లాకు సూచన

మధురై, ఫిబ్ర 21

ఆహార సమస్యా పరిష్కారానికి అఖిల భారత ఫార్వర్డుబ్లాకు తొమ్మిది సూత్రాల ప్రణాళికను భారత ప్రభుత్వానికి సూచించింది-

జమీందారీ అవశేషాలనిర్మూలనం, భూములులేనివారికి భూమినిపంచటం వ్యవసాయాన్ని అధునాతనం చేయుటకు పేదలుగా రైతులకు ప్రభుత్వంఅప్పులివ్వటం, వ్యవసాయదారుల ధరల గ్యారంటీ, అఖిల భారత స్థాయిలో ప్రభుత్వం కొనుగోలు - ఈ పార్టీ చేసిన సూచనలలో కొన్ని.

ప్రజా వ్యతిరేక ఆహార విధానాన్ని ప్రభుత్వం విడిచేట్లు చేయుటకు. కేరళ, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలో వలె ప్రజా ఉద్యమాన్ని ప్రజలనడుపాలని ఈపార్టీ వారుఅంగీకరించినట్లు ఒకతీర్మానం తెలుపుతున్నది-

కాష్మెంట్ ఒప్పందం జరిగిన తరువాత, అత్యవసర పరిస్థితి ఉండవలసిన అవసరం లేదనీ, దేశ రక్షణ చట్టాన్ని వెంటనే ఎత్తివేయాలని కూడా ఈ పార్టీ సూచించింది-

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు

ఫోన్ నంబరు 42262

హైదరాబాదు, ఫిబ్ర 21

మిరపకాయలు	160-00	300-00
ఉల్లిగడ్డ	14-00	25-00
చింతపండు	80-00	140-00
నువ్వులు	150-00	180-00
కుసుమలు	85-00	88-00
ఆముదాలు	105-00	108-00
వేరుశనగపప్పు	138-00	138-00
ధనియాలు	215-00	240-00
ఎల్లిపాయలు	45-00	59-00
పసుపుగోళ్లు	85-00	115-00
పసుపుకొమ్ము	90-00	100-00
ఉలవలు	67-00	69-00
బెల్లము	35-00	45-000
తయిదలు	68-00	70-00
కందులు పెద్ద	75-00	85-00
కందులు చిన్న	70-00	74-00
పెసర్లు	83-00	86-00
మినుములు	78-00	81-00
శనగలు	118-00	122-00
పత్తిగింజలు	64-00	65-00
మినుప పప్పు	101-00	103-00
పెసర పప్పు	110-00	118-00
కందిపప్పు పెద్ద	105-00	108-00
కందిపప్పు చిన్న	94-00	96-00
శనగపప్పు	78-00	86-00
బొబ్బెరలు	94-00	95-00
అనుములు	74-00	75-00
బన్సీ గోధుమలు	125-00	135-00
శర్కరి	135-00	140-00
ఎర్రిపప్పు	115-00	210-00
మక్కలు	115-00	120-00

1970 నాటికి ఉక్కు యంత్రాల సప్లయి స్థితి

బంగ్లూర్, ఫిబ్ర 21

భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ 1970 నాటికి కనీసం 8 మిలియన్ టన్నుల ఉత్పత్తి శక్తిగల ఉక్కు యంత్రాలనిస్తామని సప్లయి చేయగలుగుతుందని కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ టి. ఆర్. గుప్త అన్నారు.

మలయా, క్యూబా దేశాల నుండి యంత్రాల సప్లయికిఅభ్యర్థనలు వచ్చాయనీ కార్పొరేషన్ తన రేట్లు తెలియచేసిందనీ శ్రీ గుప్త గత రాత్రి అన్నారు.



మీరు ఎట్లా 250 కన్నా ఎక్కువ కంపెనీలలో షేర్లను కొనవచ్చును

మీరు యూనిట్లు కొంటే మీ సొమ్ము, అల్యూమినియం, సిమెంటు, రసాయనిక పదార్థములు, మందులు, బొగ్గు, ఇనుము, ఉక్కు, కాఫీ, టీ తోటలు, రబ్బరు, నౌకా నిర్మాణము, పంచదార, బట్టల మిల్లులు వంటి అతి ముఖ్య పరిశ్రమలను నిర్వహిస్తున్న 250 కన్నా ఎక్కువ కంపెనీలలో పెట్టబడిగా పెట్టబడుతుంది.

యూనిట్లు సురక్షితమైనటువంటివి. ఎప్పుడూ నిండుగా ఉండేటటువంటివి పెట్టబడులు. వాటివలన మీకు మంచి లాభాలు వస్తాయి. (ప్రతి సంవత్సరం పెట్టుబడిదారులకు 6.1% లాభాలు లభించాయి). మీకు పన్నుల నుండి సహాయంపుకూడా లభిస్తుంది. మరియు యూనిట్లను మీరు ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు నగదుగా మార్చుకొనవచ్చును.

యూనిట్లను ఇప్పుడే కొనండి ఒక యూనిట్ కనీసపు ధర రూ 10/- మీరు వాటిని 10 రూ. గుణిలాలలో కొనవచ్చును. మీరు బ్యాంకుల నుండి తీసికోండి. లేకపోతే సమీపంలోని స్టాలు షేర్ల పద్దునుండికూడా తీసికొనవచ్చును. యూనిట్లయొక్క అమ్మకపు ధర తిరిగి ట్రస్టు వాటిని కొనే ధర ప్రతిరోజు యూనిట్ ధరలు ప్రకటింపబడుతాయి.

యూనిట్ ట్రస్టులో పెట్టుబడిని పెట్టుటయే ఉత్తమం యూనిట్లు కొనండి

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

హెడ్ ఆఫీసు: బొంబాయి

బొంబాయి టైర్ బిల్డింగ్, 45, 2వ కామర్స్ కోర్టు, పోస్టు బాక్సు నం 2018

బ్రాంచి ఆఫీసులు: కలకత్తా

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా బిల్డింగ్, 13, నేతాజీ సుభాష్ రోడ్, పోస్టు బాక్సు నం 552

మద్రాసు:

రిజర్వు బ్యాంకు బిల్డింగ్ పోస్టు బాక్సు [illegible]

Edited printed and published by N Narothama Reddy at Golkonda Publications Ltd at Golkonda be Gol press Hyderabad